## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుకు గౌరవం పెరిగింది



16లో.. ఎమ్మెల్యే విజయరమణారావు


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 21, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


2లో..



## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం

# కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన బహిరంగ సభ ముమ్మాటికి కాంగ్రెస్ ప్రాయోజిత కార్యక్రమమే

మజ్లిస్ నేతలు విషసర్పాల కంటే భయకరమైన వారు

అంబేద్కర్ పెట్టిన బిక్షతోనే ప్రధాని కాగలిగానని ప్రకటించిన మహానేత నరేంద్ర మోడీ

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

పెద్దపల్లి, ప్రభాతవార్త : దేశంలో మత విద్వేశాలు రెచ్చగొట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని కేంద్ర హోంశాఖా సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్టా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగసభ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రాయోజిత కార్యక్రమమేనని అన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్‌లో పాల్గొని బిజెపిపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మజ్లిస్ నేతలు విషసర్పాల కంటే భయకరమని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని ఆరోపించారు.



## మెడికల్ షాపులపై

# నిఘా కరువు

2లో..

ఇష్ట ర్యాజ్యగా మందుల అమ్మకాలు

ప్రిస్క్రిప్షన్ లేకున్నా అమ్మకాలు

మంథని రూరల్, ప్రభాతవార్త:
మంథనిలో మెడికల్ షాపులపై నిఘా కోరవడింది. పేదల అవసరాలను ఆధారంగా చేసుకుని మెడికల్ షాప్ యజమానులు డాక్టర్ల లాగా ప్రిస్క్రిప్షన్ లేకున్నా సలహాలిస్తూ అడ్డగోలుగా మందులు ఇస్తున్నారు. డ్రగ్స్ వ్యాపారులు మెడికల్ దుకాణాల నిర్వహణకులు ధనార్జన ద్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. మెడికల్ దుకాణాలపై ఔషధ నియంత్రణ విభాగం అధికారుల నిఘా పూర్తిగా కోరవడాడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. వైద్యుడు చీటీ ప్రీస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించేద్దనే నిబంధనలు మెడికల్ షాప్ యజమానులు తుంగలో తొక్కుతున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మెడికల్ షాప్ నిర్వాహకులు చీటి లేకున్నా అధిక మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు.కొందరు వ్యాపారులు ధనార్జన ధ్యేయంగా..

16లో..



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

పెగడపల్లి, ప్రభాతవార్త:
మండలంలోని ఆరవెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని, ఈ అవకాశాన్ని..

## బిటీ రోడ్డు పనులకు

# మోక్షం ఎప్పుడో

### ఏళ్లుగా నిలిచిన పనులు

### పట్టించుకోని అధికారులు నాయకులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:
అటవీ శాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో బిటిరోడ్డు పనులు నిలిచిపోయాయి. దూర భారం తగ్గుతుందని బిటీ రోడ్డును మంజూరు చేస్తే, ఆటవీశాఖ నుంచి అనుమతులు లేవని ఉన్నత అధికారులు పనులను అపివేయడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి ఏండ్లు గడుస్తున్నాయి. దీంతో ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వివరాళ్లోకి వెళితే... ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూర్ నుంచి వేములకుర్తి గ్రామం వెళ్ళే లింక్ రోడ్డును బిటి రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వం రెండు కోట్ల రెండు లక్షలను మంజూరు చేయగా, కాంట్రాక్టర్ పనులున ప్రారంభించాడు. పనులు కొనసాగుతున్న తరుణంలో అప్పటి అటవీశాఖ కన్జర్వేటర్ సుమారు ఆరు సంవత్సరాల క్రితం వల్లె ప్రకృతి వనరులను పరిశీలించడానికి వచ్చారు.



2లో..

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య



మొదటి పేజీ తరువాయి..

మజ్లీస్ సభకు రేవంత రెడ్డి ప్రభుత్వం కర్త, కర్మ, క్రియగా మారి ఆర్థిక సాయం చేశడని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను కాజేసి ముస్లింల పొట్టకొట్టిన బడాచోర్లంతా ఏకమై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని స్పష్టం చేశారు. తాము మీటింగ్ పెడితే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, రూ.10లక్షల కోట్లకు పైగా ఆస్థులు ఉన్నా ఒక్క రూపాయి కూడా పేదలకు పంచలేదని తెలిపారు. వక్ఫ్ ఆస్తులపై ఏటా రూ.12వేల కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా ఆ సొమ్మంతా దిగమింగుతోంది మీరు కాదా అని నిలదీశారు. ఒక్క తమిళనాడులోనే 2వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారని ధజమెత్తారు. రాముడి అస్తిత్వం ఆధారాలడిగిన మీరు, వక్ఫ్ ఆక్రమించుకున్న ఆస్తుల ఆధారాలెందుకు చూపెట్టడం లేదని నిలదీశారు. అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే రైతులను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంతరెడ్డి పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని ప్రశ్నించారు. రైతులను ఆదుకునేలా కనీసం తమ మంత్రులకైనా ఆదేశాలివ్వాలని కోరారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంటులో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ పేర్కొనడం గర్వంగా ఉందన్నారు. అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు నిరంతరం క్రుషి చేస్తున్న నాయకుడిగా, అణగారినవర్గాల జీవితాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నడని గుర్తు చేశారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేందుకు పంచ్ తీర్థలను ఏర్పాటు చేసిన ప్రధానిగా మోదీ నిలివారన్నారు. అంబేద్కరుకు అనులుసిస్కలెన వారసుడు మోదీయేనని ప్రకటించారు. ఏటా లక్షా 25వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న మహానేత మోదీయని పేర్కొన్నారు. అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎంపి వెంకటేష్ నేత, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రామచంద్రా రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, ఠాకూర్ రాంసింఫ్, పల్లె సదానందం, పర్వ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మోతం నర్సింగం, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, ఠాకూర్ కిశోర్ సింగ్, ఠాకూర్ క్రాంతి సింగ్, ఎండి ఫహీం, కొమిరిశెట్టి రమేష్, మేరుగు రవీందర్, పిట్ట వినయ్, పిట్ట భాస్కర్, మొలుగూరి రాజవీరు, కాసనగొట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**ఇల్లంతకుంట,ప్రభాత వార్త**

సోమవారం పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. గ్రామ గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌడ సోదరుల కుల దైవం రేణుక ఎల్లమ్మ అని పేర్కొన్నారు. శ్రీ రేణుకా మాత ఆలయం త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యములో ఎమ్మెల్యే కవ్వం ఎల్లి



**ఇల్లంతకుంట, ప్రభాత వార్త**

జవారిపేట గ్రామానికి చెందిన ముత్యం బాలయ్య గౌడ్ కుమారుడు ముత్యం కిరణ్ పూజితల వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదివారం పాల్గొన్నారు. కరీంనగర్ లోని అలుగునూర్ లో గల వివాహ వేదికలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు వుట్కూరి వెంకటరమణా రెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ , ముత్యం అమర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

ఈస్టర్ పండుగ వేడుకలను క్రైస్తవ మతస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. యేసుక్రీస్తు చనిపోయి సిలువ వేసిన రోజును గుడ్‌ఫ్రైడేగా తిరిగి మరల లేచాడనే విశ్వాసంతో వారు ఈస్టర్ పండుగను జరుపుకుంటారు. ఈ మేరకు స్థానిక సేయింట్ జాన్ చర్చిలో రెవ.ఇ.సహోదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి విశ్వాసం కలిగి ఉండాలని, యేసుప్రభువు చూపిన మార్గాన్ని ఎంచుకోవడం ఎంతో మంచిదన్నారు. అనంతరం భక్తులకు వివిధ రకాల పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల స్వప్న, గోపు శ్రీనివాస్‌రెడ్డి, బండారి బిక్షపతి, గట్ల రవీందర్, గట్ల హనూక్, ముదురుకోల సాంబయ్య, గౌతమ్, శంకేషి రంజిత్, మర్రి రమేష్, పెంతల శ్రీను, గాండ్ల చంటి, జ్యోతి, సబిత, అంజలి, మంజుల, మేరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థీకి సన్మానం



**వీర్నపల్లి ప్రభాత వార్త**

:మండలంలోని శాంతినగర్ గ్రామంలో ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించిన కమటం తిరుపతి, అయన సతీమణి ఎస్పై కావ్య ను శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమంలో వన్పల్లి ఏ ఎం సి డైరెక్టర్ బానోత్ కల్పన రాజు నాయక్,సీతారాం నాయక్ తండా ఏఎంసి డైరెక్టర్ సంతోష్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య ప్రకాష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ గోపాల్ నాయక్,బానోత్ రాజు నాయక్, సునావత్ శంకర్ నాయక్,భూక్య దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పదవ వార్డులో గావ్ చలో బస్తీ చలో

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని, 10వ వార్డు 96,97, 99 వ బూత్ లలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ అధ్యక్షతన మరియు ఈ కార్యక్రమం ఇంచార్జ్ కొండా నరేష్ ( సిరిసిల్ల బీజేపీ పట్టణ కార్యదర్శి),సంబంధిత బూత్ అధ్యక్షుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి రాజ్యాంగ సవరణల వల్ల ముస్లింలకు మహిళలకు ( ట్రిబుల్ తలాక్ ) నుండి విముక్తి , మరియు వర్క్ బోర్డ్ సవరణల గురించి ప్రజలకు వివరించి, దేశంలో ఏ ప్రభుత్వం చేయలేనటువంటి కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు, రామ మందిర నిర్మాణం వంటి మహోన్నత కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ అమలు చేసిందని,ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బైకని వేణుగోపాల్, పడిగె సురేష్, పల్లి శివ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

పట్టణంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ సంవత్సర జన్మదిన వేడుకలను అడ్‌హాక్ కమిటి మెంబర్ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొక్కు జంపయ్య, వేములపల్లి సూర్యప్రకాష్‌రావు, అల్లాడి వెంకటనారాయణ, పంచమర్తి రామారావు, కొదాటి దేవేందర్‌రావు, నాయిని కుమారస్వామి, తిరుపతిరెడ్డి, మండల సదానందం, రాజు, పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై నిఘా కరువు

మొదటి పేజీ తరువాయి..

నిబంధనలను విరుద్ధంగా అడ్డగోలుగా మందులు విక్రయిస్తూ రోగుల దగ్గర డబ్బులు గుంజుతున్నారు. దీనిని పర్యవేక్షించవలసిన అధికారులు తమకేమీ పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్ 1940 ప్రకారం ప్రతి మెడికల్ షాప్ లో రిజిస్టర్ ఫార్మసిస్ట్ ఉండాలి బీ.ఫార్మసీ ఎం, ఫార్మసీ డి.ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్న వారు మాత్రమే మెడికల్ దుకాణాలను నిర్వహించవలసి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపులో లైసెన్స్ ఉన్న ఫార్మసిస్టులు తప్పనిసరిగా మెడికల్ షాప్ లో ఉండాలి కానీ నిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. మెడికల్ షాప్ లో ఒక్క ఫార్మసిస్ట్ కనిపించరు వేరే వ్యక్తుల పేరట ఉన్న సర్టిఫికెట్లను అద్దెకు తీసుకొని మెడికల్ షాపులను నడిపిస్తున్న పర్యవేక్షించవలసిన డ్రగ్స్ అధికారులు మెడికల్ ఆఫీసర్లు మామూలు తీసుకొని మెడికల్ షాపులను తనిఖీలు చేయడం లేదని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ తనిఖీలు చేయడానికి వచ్చిన ముందుగానే మెడికల్ షాప్ యజమానులకు సమాచారం ఇచ్చి వస్తున్నారని వారు వచ్చేసరికి మెడికల్ షాపులకు తాళాలు వేసి ఉంటున్నాయి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను పాటించని మెడికల్ షాపులపై తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు మెడికల్ ఆఫీసర్లను కోరుతున్నారు.

## బిటీ రోడ్డు పనులకు మోక్షం ఎప్పుడో



మొదటి పేజీ తరువాయి..

లింకు రోడ్డు బిటి పనులు చూసి వివరాలు తెలుసుకొని అటవీశాఖ నుంచి అనుమతి లేకపోవడంతో పనులను నిలిపివేశారు. ఆరు సంవత్సరాలు కావస్తున్నా నిలిచిపోయిన బిటీ రోడ్డు పనులు ఇప్పటికి అనుమతులు లేకపోవడంతో పునః ప్రారంభానికి నోచుకోలేదు. వేముల కుర్తి నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లేందుకు లింకు రోడ్ ఉండగా అందులో కోజన్ కొత్తూరు నుంచి వేములకుర్తి వరకు మూడు కిలోమీటర్లు రోడ్డు ఉంది. ఈ మూడు కిలోమీటర్లలో అటవీశాఖ ఆధీనంలో ఉన్న 1.8 కిలో మీటర్లు ఉంటుంది. అటవీ శాఖ అనుమతులు లేకపోవడంతో ఈ రోడ్డుకు బిటీ రోడ్డు వేయలేదు. సంవత్సరాలు గడుస్తున్నా ఈ పనులకు అటవీశాఖ అనుమతులు రాక పనులు నిలిచిపోయాయి. దీంతో మండల కేంద్రానికి పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే వారు గోధూర్ నుంచి వెళ్లడంతో ప్రయాణ భారం పెరుగుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అప్పట్లో ఫారెస్ట్ అధికారులు, పంచాయితీరాజ్ అధికారులు కలిసి సెవెన్ మీటర్ రోడ్ కోసం నివేదిక తయారు చేసి అనుమతులు కోసం ఫారెస్ట్ ఉన్నతాధికారులకు పంపించారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు రాలేదు. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రావడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో దూర భారం ఎప్పుడు తగ్గుతుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. అనుమతి లేనిదే పనులు చేయలేమని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పూర్తి స్థాయిలో అనుమతులు అనే విధంగా చూసి వేముల కుర్తి నుంచి కోజన్ కొత్తూరు వరకు బిటీ రోడ్డును వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కస్నాతండాలో చోరి

**నెక్కొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

మండలంలోని కస్నతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఓ కిరాణం షాపులో చోరి జరిగిన సంఘటన ఆదివారం నెలకొంది. పోలిసులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పానుగంటి అశోక్ కిరాణం షాపులో గుర్తు తెలియని దొంగలు కిరాణం యొక్క షటర్ గడ్డపారతో పైకి లేపి షాపులో నగదు రూ.9వేలు, కిరాణం సామాను అందాజ 2300, మొత్తం 11300వాటిని దొంగిలించినట్లు ఇట్టి విషయంపై పోలిసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# గింజ కటింగు లేకుండా ధాన్యం కొనిపిస్తా అన్న మాట నిలబెట్టుకున్నా

## ఎమ్మెల్యే చింతకుంట

ప్రభాతవార్త-ఎలిగేడు:




అరుగాలం కష్టపడి పండించిన పంటను గత ప్రభుత్వంలో కటింగ్ల పీరా రైతులకు తీవ్ర నష్టం చేసిందని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గింజ కటింగు లేకుండా కొనుగోలు చేస్తా అన్న మాట నిలుపుకొన్నానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం ఎలిగేడు ధూళికట్ట సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీమల పేట నాగులపల్లి దూళికట్ట ముప్పిరి తోట రాములపల్లి ఎలిగేడు ఐకెపి ద్వారా ధూళికట్ట ఎలిగేడు రాముల పల్లె గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సింగిల్విండో చైర్మన్లు గోపు విజయ భాస్కర్ రెడ్డి వేణుగోపాల్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్జన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా సన్నబడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు 48 గంటల్లో రైతుల ఖాతాల్లో వరి ధాన్యం డబ్బులు వేస్తున్నామన్నారు ప్రభుత్వాన్ని అభాష్పాలు చేయడానికి కొన్ని రాజకీయ పార్టీలు వాట్సప్ యూనివర్సిటీలను తయారు చేసుకొని ఫేక్ న్యూస్లను ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపెల్లి నియోజకవర్గానికి అధిక మొత్తంలో 59 కోట్ల రైతు బోనస్ రావడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి నాగేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు పరుశరాములు గౌడ్ మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వం రావు అమ్ముల రమేష్ బూర్ల సత్యం పుల్లారావు దేవరాజు వెంకటరెడ్డి ఏపిఎం సుధాకర్ ఆర్ఐ జయలక్ష్మి సింగిల్ విండో సీఈఓ లు విక్రమ్ రవీందర్ రెడ్డిలతో పాటు నాయకులు రైతులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు మంటలు అంటుకోని రేకుల షెడ్డు దగ్ధం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సోమనపల్లిలో ప్రమాదవశాత్తు మంటలంటుకుని రేకుల షెడ్డుకు మంటలు అంటుకోవడంతో దగ్ధమైంది గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారమివ్వగా ఫైర్ ఇంజిన్ అక్కడకు చేరుకుని మంటల్ని అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ప్రమాదంలో రూ.50 వేల వరకు నష్టం వాటిల్లుందని బాధితుడు ఎర్రయ్య తెలిపారు ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి సుదగోని తిరుపతి వయస్సు 50 సంవత్సరాలు పోత్కపల్లి గ్రామస్తులైన తిరుపతి కుల వృత్తి అయిన కాలాలి పని చేసేవాడు సుమారు 7 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కి వెళ్లి ప్రైవేట్ కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసేవాడు తన చిన్న కూతురు వివాహానికి అప్పులు చేసినాడని పని చేయగా వచ్చిన డబ్బులతో తిరిగి అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుచు మనస్థాపం చెంది శనివారం రాత్రి పోత్కపల్లి రైల్వేస్టేషన్ సమీపములో సంఘమిత్ర ఎక్స్ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినారు అని మృతుని భార్య అయిన రమ తెలిపారని ఇట్టి కేసును పరిశోధన చేస్తున్నట్లు రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపారు.

## ఎమ్మెల్యే కూనంనేనికి ఘన స్వాగతం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాలనీకి వచ్చిన సందర్భంగా యూనియన్ ఆర్జీ 2 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాయకులు సాంబ శివ రావు, రవి కుమార్, ఎం.మహేందర్, టి. నారాయణ, రమేష్, కిషోర్, సిహెచ్.మహేందర్, కుంట తిరుపతి, రాకేష్, రోహిత్ రెడ్డి, మనోహర్, ఆంజనేయులు, అజయ్, బట్ట రమేష్, కొమురయ్య, లింగయ్య, రామస్వామి, గోపాల్ తదితరులున్నారు.

## అట్టహాసంగా స్పందన గ్రాడ్యూయేషన్ డే వేడుకలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ గ్రాడ్యూయేషన్ డే వేడుకలు స్థానిక సిఇఆర్ క్లబ్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, యూట్యూబ్ డాన్సర్, జబర్దస్త్ ఆర్టిస్ట్ వర్మని వర్షిని, డాక్టర్ నీలిమ గౌడ్ అతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ని పంపిణీ చేశారు. యుకెజి, ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథులు సర్టిఫికేట్లు ప్రదానం చేసి, విద్యార్థులను ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, ఇన్చార్జ్ వనిత, ఉపాధ్యాయులు రిజ్వాన, అమల, మాధవి, సుహాసిని, సుధారాణి, సురజా, సునీత, స్వర్ణ, అంజలి తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో లక్షి ్మ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించినారు ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల లో 1999-2000 సం॥ బ్యాచ్ పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ గా పూర్వ విద్యార్థుల సమ్మేళనం అరకాల తిరుపతి, మిట్టపల్లి శంకర్, నాగపురి రాజు, డాక్టర్ పాశనం బిక్షపతి, నూతి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం లక్షీ ్మప్రసన్న ఫంక్షన్ హాల్ లో సాంస్కృతిక పాటలతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉపాధ్యాయులు రంగారావు, గిరిధర్ రావు, మల్లారెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, మంద సమ్మయ్య, పల్కపాటి రాజేశం తీర్థాల సదానందం హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని చదువుకునే రోజుల్లో వారి తీపి గుర్తులు చెప్పుకున్నారు అనంతరం ఉపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ ఓదెల స్కూల్లో పనిచేసిన ప్రతి టీచర్ ని గుర్తుపెట్టుకుని పలకరించే మనస్తత్వం ఓదెల లో చదువుకున్న విద్యార్థులది అని వారన్నారు అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరికీ శాలువా కప్పి మెమెంటో తో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో నాగవెల్లి శ్రీనివాస్, రాజేందర్, నూతి రమేష్ , సత్యం,లక్ష్మారెడ్డి, కుమార్, గాజుల తిరుపతి,వెంకటేష్, కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, సునీత, సంధ్య, కల్పన, రూప, రమ్య, జ్యోతి, సత్యవతి, అటెండర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్,పలు గ్రామాల్లో బారాస మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు బారాస నాయకులు ఘనంగా నిర్వహించారు.అలాగే 27 తేదీన జరిగే రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టు కొమురయ్య, మాజీ సర్పంచ్ ఈర్ల మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ గాండ్ల చంద్రయ్య,సింగిల్ విండో డైరెక్టర్ జంగం సతీష్,చొప్పరి మహేష్,బైరా తిరుపతి,శ్రీనివాస్,నరసయ్య, చిన్నయ్య, బారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని 3 సంవత్సరాల బాలుడు మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్ వద్ద కారు ఢీకొని పులిపాక శివ రాజ్కుమార్ (3) సంవత్సరాల బాలుడు ఆదివారం మృతి చెందాడు. శివ రాజ్కుమార్ ఆడుకోవడానికి రోడ్డుపైకి రాగా, అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన కారు బాలున్ని ఢీకొట్టడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి, బాలుడు మృతి చెందాడని తెలిపారు. తండ్రి పులిపాక రమేష్ ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్టౌన్ ఎస్ఐ ఎల్.భూమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏఎస్ఆర్ తండాలో విద్యార్థి మృతి

మెట్పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఏఎస్ఆర్ తండాకు చెందిన జరుపుల హరిప్రసాద్ (12) అనే విద్యార్థి ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కాగా ఏ ఎస్ ఆర్ తండాకు చెందిన దేవేందర్ దంపతులకు ఒక్క గానొక్క కొడుకు హరిప్రసాద్ పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో హరి ప్రసాద్ 6వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల విద్యార్థులకు పరీక్షలు పూర్తవడంతో శుక్రవారం సాయంత్రం పాఠశాల నుండి విద్యార్థిని తండ్రి దేవేందర్ ఇంటికి తీసుకొచ్చాడు.బాలుడు కడుపు నొప్పి అని చెప్పడంతో కోరుట్ల లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా..తిరిగి ఆదివారం ఇంటి వద్ద బాలుడు అకస్మాత్తుగా కింద పడిపోవడంతో మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షి ంచి మృతి చెందినట్లు తెలిపారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు (21.04.2025)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
-శ్రీ వేంకటేశ్వర దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం


కోరుట్ల, ప్రభాతవార్త:





పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం రాత్రి ఆలయ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమురళి చే నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా ఎతిరాజం నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా నేతి శ్రీనివాస్, కట్కం దివాకర్ కోట గంగాధర్, గోడికే రాములు, చిలివేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆలయ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని, కనీసం హనుమాన్, విశ్వక్సేన విగ్రహ ప్రతిష్టాపన కూడా చేపట్టకపోవడం గత పాలకుల నిరక్ష్యాన్లికి నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 80 లక్షల రూపాయలతో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండప అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి టెండర్లు ప్రక్రియ కూడా పూర్తి కాబడిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధిలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడు తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో హనుమాన్, విగ్రహ విశ్వక్సేన విగ్రహ ప్రతిష్టాపన చేపట్టడమే కాకుండా ఆలయ ప్రాంగణంలో సిసి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష యంగా కృషి చేయాలని కోరారు. పట్టణంలో గల 33 వార్డులలో ప్రతి వార్డుకు 25 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మచ్చ కవిత, మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి, పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్,పుప్పాల ప్రభాకర్,ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, కర్ణాకర్ రావు, నరేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు

కథలాపూర్ ప్రభాతవార్త:



ఈనెల 27న వరంగల్లో జరిగే బి ఆర్ఎస్ రజితోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు, మండలంలోని నాయకులంతా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, వేములవాడ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్షీ మ్నరసింహారావు కోరారు, ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన బస్సుల్లో, తరలించే జనాల పేర్లు వారి యొక్క సెల్ ఫోన్ నెంబర్లు ఒక పేపర్ పై రాసి తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు, వచ్చిన వారికి మంచి నీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన పేర్కొన్నారు ,తెలంగాణ సాధనే ధ్యే యంగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది, ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగే, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, పదేళ్ల కెసిఆర్ పాలనాలో రాష్ట్రం సుభిక్షంగా ఉండగా, నేడు రేవంత్ రెడ్డి పాలనలో దుర్భిక్షం తాండవిస్తుందని ఆయన విమర్శించారు, ఈ సమావేశంలో మండల మాజీ వైస్ ఎంపీపీ గంగ్ర కిరణ్ రావు, మండల రైతు సంఘం నాయకులు గడ్డం భూమారెడ్డి, నాయకులు విద్యాసాగర్ రావు, వెంకటేశ్వరరావు, మామిడిపల్లి రవీందర్, పాలెపు నరసయ్య, రాజు, రాజ రెడ్డి,గంగం గంగారెడ్డి, సీతారాం, సాయి రెడ్డి, మహేందర్, కిరణ్ ,లింబాద్రి, దేవేందర్ రెడ్డి, వేణుగోపాల్, నరసయ్య, శీలం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం పర్సనల్ లా బోర్డు సభకు కోరుట్ల నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దారుసలాంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కోరుట్ల అధ్యక్షుడు మజ్లిస్ ఎంఏ రఫీ గారు, మజ్లిస్ కార్యకర్తలు వందలాది మంది అనుచరులతో కలిసి దారుస్సలాం హైదరాబాద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజిద్ , కె.సురేష్ , నిజాం అబుజార్ , కోరుట్ల నగర ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామం లో శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ అధ్యక్షుడు బినవేని రంజిత్ యాదవ్ ను యూత్ ఉపాధ్యక్షుడు కార్యదర్శి యూత్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బీన వేణి ముఖేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్ యాదవ్, ఓ ల్లెం శేఖర్, కురుమ బీ నవేని రాజు యాదవ్, ఆసరి మహేష్, బినవేణి రాజు, దేవ యాదవ్, బండ గంగర్నాజ యాదవ్, బీ నవేని రాకేష్ యాదవ్, ఆది రాము, కురుమ బీ నవేణి రమేష్ యాదవ్, చిన్న ఆది లక్ష్మణ్, కురుమ భూమయ్య యాదవ్, బినవేని రాజేందర్ యాదవ్, జె లపల్లి మల్లేశం యాదవ్, బి నవీన్, రాజమల్లు యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.



## కోరుట్ల ట్రస్మా అధ్యక్షునిగా ఎంఏ భారీ

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:



కోరుట్ల పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ. బారీ, ప్రధాన కార్యదర్శి గా గుజ్జేటి వెంకటేష్, కోశాధికారి గా తంగళ్లపల్లి దీపక్ లను ట్రస్మా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కోరుట్ల ట్రస్మాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగేలా కృషి చేస్తామని, జ రాష్ట్ర, జిల్లా సంఘాలకు అనుబందంగా ఉంటూ పట్టణం లోని ట్రస్మా లో ఉన్న పాఠశాలల సమస్యలను మా దృష్టికి తేగలిగితే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకొన్న ట్రస్మా కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ట్రస్మా గౌరవ అధ్యక్షులు భోగ రవి ప్రసాద్, అధ్యక్షులు శ్రీధర్ రావు, కోరుట్ల ట్రస్మా సభ్యులు తుమ్మనపల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, కూడేలు రాజేంద్ర ప్రసాద్, బండి మహాదేవ్, పిన్నం శెట్టి శ్రీధర్, దామోదర్,సిద్ధార్థ, ఎం. ఏ కిజర్, కళాశాలల వ్యవస్థాపకులు ప్రవీణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 27న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

గొల్లపల్లి ప్రభాతవార్త :

తెలంగాణ మోడల్ స్కూల్స్ లో ఆరవ తరగతి లో ప్రవేశానికి మరియు ఏడవ తరగతి నుండి పదవతరగతి వరకు ఉన్న ఖాళీల ను పూరించడానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకర రవి తెలిపారు.మోడల్ స్కూల్ లో ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సోమవారం నుండి హాల్ టికెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని 27 వ తేది న ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7 వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపల్ ప్రకటనలో కోరారు

## తిరుమల లక్ష్మి 4వ వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తల్లి లక్షి మ్ 4వ వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గల నివేదిత కృష్ణారావు ఆశ్రమంలో నివసిస్తున్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్ ఆవరణలోని నిరాశ్రయులకు అన్న వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వసంత దంపతులతో పాటు తోడేటి శంకర్ గౌడ్, మ్యాకల నర్సయ్య, కోట గంగాధర్ గౌడ్, తెడ్డు విజయ్, గంగాధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థులు చిన్ననాటి నుండే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**-లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి**
**-విద్యార్థులు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి**
**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులు చిరునాటి నుండే లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష య సాధనకు కృషి చేయాలని ఆల్ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు పేర్కొన్నారు..జగిత్యాల అల్ఫోర్స్ ఐఐటి అకాడమీలో జాతీయస్థాయి అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులను అభినందించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించడమే లక్ష యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలం నిరంతరం కృషి చేస్తున్నాయని మరియు ప్రతిష్టాత్మక పరీక్షలకు ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందిస్తూ వాటిని చక్కగా



అమలుపరుస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొదిస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి జగి త్యాల జిల్లా కేం ద్రంలోని కొత్త బ స్టాండ్ సమీపంలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ లో ఆదివారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న ప్రకటించిన ఐఐటి జేఈఈ( మెయిన్) ఫలితాల్లో జగిత్యాలలోని అల్ఫోర్స్ ఐఐటి అకాడమీకి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన పర్సంటైలతో జయకేతనం ఎగురవేయడం జగిత్యాల జిల్లాకే గర్వకారణమని చెప్పారు ఈ అంకిత్ సాయి99.81 . డి గోపిక హర్షిత 97.41ఏ. మధు 95.24.జి సాకేత్ 94.25.పి. వర్ణిత్ 93.07.. కే.గ్లాడిస్ 80.970.ఆర్. లహరిక 85.645..ఎస్ శివాని 84.056 భార్గవి84.056 తదితరులు. ఈ క్రమంలో అత్యుత్తమ పర్సంటైలను సాధించిన విద్యార్థులకు పుష్పగుచాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే ఐఐటిజెఈఈ(అడ్వాన్స్) పరీక్షలో సైతం సంచలన ఫలితాలు నమోదు చేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు విద్యార్థులను జాతీయస్థాయిలో మెరుగుప రిచేదేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యా విధానాలు చాలా గొప్పనైనవని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల కోసం కొలతలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ అర్బన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఏకరువ దుస్తులకు సంబంధంచి మండలాలలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖ ఆదేశాల జిల్లా గ్రామీణభివృధి అధికారి సూచనల మేరకు ప్రతి విద్యార్థి విద్యార్థినిలకు సరియైన కొలతలు తీసుకొని వాటిని మహిళ సంఘాల సభ్యులచే దుస్తులు కుట్టించి సకాలంలో అందేలా చేయడం జరుగుతుంది తెలిపారుఈ సందర్భంగా దుస్తులు కుట్టే మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మంచి అవక్శాశ ఇవ్వడం ఇలా ఉపాధి కల్పించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోఎపియం వి. గంగాధర్ ఆయా గ్రామాల్లో సి.సి. లు రవీందర్ మరియా విద్యా సాగర్ గంగారం శ్రీనివాస్ ప్రభుత్వ



ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దుస్తులు కుట్టే సభ్యురాళ్లు విద్యార్తులు ఉన్నారు

# దేశం పరువు తీయడం రాహుల్‌కు అలవాటే..

**-రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని..**
**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోడీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసే వాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై ఎన్నో సార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసా వాదులని అందుకే వారి చేతుల్లో మారణా యుధాలైన శంఖు, చక్రం, గదా, త్రిషూలం లాంటి ఆయుధాలు ఉంటాయని మాట్లాడి పరువు తీశారన్నారు. నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు. భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్టేనని అన్నారు. రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన లేదని ట్రంపు మోడీని సంబోధిస్తూ ప్రపంచ వేదికపై మోది మా పెద్దన్న అని మాట్లాడిన వ్యాఖ్యలు ప్రపంచ వేదికపై కొంతమంది దేశాధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచింది అన్నారు. నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని సమర్థించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్ధాలు చెప్పుతూ దేశం పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెల్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన వరి, మామిడి పంటలకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం పూర్తిగా తడిచి పోయిందని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలు రాలి రైతులకు పెను నష్టం వాటిల్లిందన్నారు. ఒక్క కోరుట్ల నియోజకవర్గంలోనే 12 వేల ఎకరాల్లో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, సజ్జ పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 6 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు ప్రధానమంతి జాతీయ అప్రెంటిషిప్ మేళా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పరిసర ప్రాంతాల ఐటిఐ పాసైన అభ్యర్థులు ఈ నెల 21వ తేదిన ప్రభుత్వ ఐ .టి.ఐ ధరూర్ క్యాంపు జగిత్యాల ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మేళాకు ఎల్ అండ్ టి కంపెనీ వరుణ్ మోటార్స్ స్కైండర్ ఎలక్ట్రికల్స్ రాణే ఇంజిన్వాల్వ్ పాజిటివ్ ఎనర్జీ సొల్యూషన్ ఎంఫవర్ హైదరాబాద్, టాటా మోటార్స్ ఆదర్శ మోటార్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారు అని అంప్రెటిషిప్ చేసుకునే అభ్యర్థులు అంప్రెటిషిప్ వెబ్సైట్ హెచ్ టి టిపి://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు.అప్రెంటిస్షిపిండియా . జిఓవి. ఇన్‌యందు రిజిష్టర్ చేసుకొని సరియైన ధ్రువ పత్రాలతో అనగా అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్ కాపీ ఎస్ ఎస్ సి మెమో ఐ.టి.ఐ పాస్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావలెను ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోగలరని ప్రభుత్వ ఐ . టి.ఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలియపరిచారు మరిన్ని వివరాలకు కే. రాజేశ్వర్‌రెడ్డి ట్రేనింగ్ ఆఫీసర్‌ని 9618593941 నందు సంప్రదిం చవలసిందిగా ఒక ప్రకటనలు తెలిపారు

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం,గృహ హింస, కార్యాలయాల్లో, కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యం గా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు రూ.50 వేల జరిమానా తో పాటు పదోన్నతులు నిలిపి వేయడం,సస్పెన్షన్,కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు.బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు.ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ,బక్కశెట్టి లక్షీ ్మ, బైరి రాధ,విజయ,తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసం లో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. గ్రామీణ, నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన బాలురకు క్రమశిక్షణతో కూడిన విద్య, వసతిని ఉచితంగా అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల ప్రారంభంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సమాజంలో సామాజిక సమరసత ను పెంపొందించడంలో భాగంగా ఆవాస విద్యార్థుల బంధువులు, సమాజంలోని ఇతర ప్రముఖులంతా కలిసి సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ లోకేష్ జీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్పదైన సనాత ధర్మాన్ని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని కోరారు మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, డా. భీమనాతిని శంకర్,సభ్యులు లక్ష్మారెడ్డి,సంపూర్ణ చారి,మధుకర్,కైలాసం,సురేష్,శ్రీనివాస్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**-మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం**
**-కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బిజ్జరపు శ్రీనివాస్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:





నిరుపేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బిజ్జరపు శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల జ్ఞాపకార్థం శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లు ప్రారంభించారు. ఈసందర్భంగా కొమిరెడ్డి కరం చంద్ మాట్లాడుతూ.. సాయి శ్రీనివాస హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ తో తమ కుటుంబానికి రాజకీయాల కతీతంగా వ్యక్తిగత అనుబంధం ఉందని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన తమ తల్లిదండ్రులు కొమిరెడ్డి రాములు జ్యోతక్కలను ఆదర్శంగా తీసు కొని నేడు వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా శ్రేయస్సు కోరి తరచూ నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలు బడుగు బలహీన వర్గాల వారెన్నో దరికో ఉపయోగపడుతున్నాయని శ్రీనివాస్ ను కరం చంద్ అభినందించారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలకు డాక్టర్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించగా.. ఉచిత వైద్య శిబిరాన్ని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ముందుగానే సందర్శించారు. నిర్వాహకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల సామాజిక సేవ దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకున్న తాను ప్రజల శ్రేయస్సు కోరి తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని అన్నారు. అనంతరం కొమిరెడ్డి కరం చంద్, విజయ్ ఆజాద్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్, కాంటినెంటల్ ఆసుపత్రి వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి, తిరుమల నరేష్, మల్లిక్ సింగరాజు, ఆసుపత్రి వైద్యులు లక్ష్మణ్, పట్టణ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, ఎర్రోళ్ల హను మాండ్లుయాదవ్, యామరాజయ్య, సురేష్, చిదుగు కృష్ణ, పెంట ప్రణయ్ తేజ, పొన్నాల ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## జువ్వాడి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ లో జువ్వాడి నర్సింగ్ రావు మండలం లోని గ్రామాల వారిగా సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులు కు అందజేయడం జరిగింది. చెక్కులవిలువ 1716,500.మరియు గొర్రెపల్లి గ్రామంలో వెంకటేశ్వర జాతరను అన్నదానం ప్రారంభించడం జరిగింది. ప్రతి ఇంట్లో ఏమి జరిగినా మీ నేనున్నాను అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎలా జలపతి రెడ్డి గారు పుండ్ర శ్రీనివాస రెడ్డి ఏఎంసీ చైర్మన్ పుష్పాలతా, నల్ల రాజన్న, నల్ల బాపు రెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి ,సిరిపురం రవీందర్, బండారి రమేష్, పెరుమల రాజేందర్, రమేష్ కోటగిరి ఆనంద్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

మెట్‌పల్లి అర్బన్-ప్రభాతవార్త:



టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా విలేకరుల సమావేశం నిర్వహించి ఆదివారం అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బురం సంజీవ్ ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అజీమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా జంగా విజయ్, సాజిద్ పాషా, కోశాధికారిగా ఎస్.కె మక్సుద్ సహాయ కార్యదర్శులుగా పింజరి శివ, పి.శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎం.డి సమియొద్దీన్ , కార్యవర్గ సభ్యులుగా ముత్యాల రమేష్ ,మహమ్మద్ అఫ్రోజ్ ,షేక్ రఫీ ఉల్లా, సిరికొండ సాగర్, పానిగంటి మహేందర్, బాసెట్టి హరీష్ ,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ కుమార్, యస్.డి సోహెల్ ,ఎం.డి ఫైమద్ లతో పాటు ప్రెస్ క్లబ్ కు గౌరవఅధ్యక్షులుగా ఆగ సురేష్ ని గౌరవ సలహాదారులుగా మాసుల ప్రవీణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానం చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన వీరిని పలువురు అభినందించారు, అనంతరం అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా మాకు ఈ పదవులు కట్టబెట్టినందుకు విలేకరులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరింస్తా మని తెలిపారు.

**కార్యవర్గ సభ్యులను సన్మానించిన కొమిరెడ్డి కరం...**

నూతనంగా ఎన్నికైనటువంటి టీ డబ్ల్యూ ఐజేయు మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం విజయ్ ఆజాదులు ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్పటిలాగే ఇకముందు కూడా మా సాయ సహకారాలు ఉంటాయని అందరం కలిసి ప్రజల సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళ్దామని అన్నారు

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**-జువ్వాడి నర్సింగరావు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 40 మంది లబ్దిదారులకు 14,25 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జువ్వాడి నర్సింగరావు పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, బండి రాజేష్, మాజీ సర్పంచ్ గంగాధర్, రావుల గణేష్, నల్ల రమేష్, బూస రాజేశ్వర్, నల్ల రామరాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**-కొమిరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్-ప్రభాతవార్త:



శుక్రవారం కురిసిన అకాల వర్షాలు, గాలి వానలకు నష్టపోయిన మామిడి, మొక్కజొన్న, సజ్జ, నువ్వులు, వరి పంట రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు అధైర్యపడవద్దని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరంచంద్ మాట్లాడుతూ.. జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నతాధికారులతో మాట్లాడి వ్యవసాయ క్షేత్రాలలో సర్వే చేయించి పంట నష్టం అంచనాలపై ఖచ్చితమైన నివేదిక రూపొందిస్తున్నారని నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు పంట నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామ రాజయ్య, డాక్టర్ బెజ్జారాపు శ్రీనివాస్, పెంట ప్రణయ్ తేజ సురేష్, పొన్నల ఎలేష్, బండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# టీచర్స్.. పోలీస్..డాక్టర్ క్రికెట్ మ్యాచ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో టీచర్స్ క్రికెట్ లీగ్(టిసిఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముస్కు జైపాల్ రెడ్డి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ... 2006 సంవత్సరం నుండి ప్రతి సెలవు దినంలో, గడిచిన 19 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న టీచర్స్, పోలీస్, డాక్టర్స్ అందరూ కలిసి ఒక స్నేహపూర్వక వాతావరణం లో క్రికెట్ ఆడడం అభినందనీయమని, ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యం పెంచడంతో పాటు, స్నేహాభావం పెంపొందిస్తుందని, ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోగ రమేష్, మేనేజర్ బోయిన సురేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, నాలుగు టీంల కెప్టెన్ లు అయిల రఘుపతి, రాచమల్ల మహేష్, వుటూరి హరీష్, తుల సంజీవ్ సభ్యులు కె.గంగారెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్, రవి, భాస్కర్, కృష్ణారెడ్డి, గంగాధర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త:



ఈ నెల 18 తేదీన కుర్సిన అకాల వర్షానికి, వడగండ్లకు వందల ఎకరాలలో దెబ్బతిన్న వరి, సజ్జ, నువ్వులు, మామిడి పంటలకు ప్రభుత్వం ఎకరా 30 వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలలని న్యాయవాది బర్దిపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సంగం సాగర్ డిమాండ్ చేశారు. ఆరుగాలం పండించి చేతికి వచ్చే సమయంలో అనుకొని ఘటన వల్ల పంట దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లడం దురదృష్టకరం అని ప్రభుత్వం వారిని ఆదుకొని వారికి నష్ట పరిహారం చెల్లించి భరోసా ఇవ్వాలని కోరారు.

# కార్పొరేట్ జ్యువెలరీ షాపులపై స్వర్ణకారుల నిరసన

## స్వర్ణకార వృత్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి..

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జ్యువెల్లరీ షాపులతో స్వర్ణకారుల జీవనం దుర్భరంగా మారిందని నిరసిస్తూ ఆదివారం నాడు స్వర్ణకార సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్‌కు పరిమితమైన కార్పొరేట్ జువెల్లరీ షాపులు పట్టణ, జిల్లాలకు వ్యాపించడంతో స్వర్ణకా రులు ఉపాధిలేక ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారన్నారు.కార్పొ రేట్ జ్యువెల్లరీ షాపులతో స్వర్ణకారుల జీవనం దుర్భరంగా మారిందని అన్నారు,దీనిని నిరసిస్తూ మండల ఎమ్మార్వో. గ్రామ పంచాయతీకి.. వివిధ వృధా రాజకీయ పార్టీ నాయకులకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. చేతి వృత్తులకు ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధి పొందలేకపోతున్నామని



అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్ణకార వృత్తులను ఉపాధి అవకాశాలు చేతి పనిముట్లు కల్పించాలని కోరారు. కార్పొరేట్ జువెలరీ షాపులు వెలిస్తే జిల్లా వ్యాప్తం గా దుకాణాల బంద్, నిరసన ర్యాలీలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండం అధ్యక్షులు చింతోజి బాలయ్య,పట్టణ అధ్యక్షులు చింతోజు శ్రీనివాస్, నారోజు రాజు, ఆవు నూరి ప్రభాకర్, చిప్పలపల్లి శ్రీనివాస్,వివిధ గ్రామంల స్వర్ణ కార్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటం

*ఏప్రిల్ 20, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తుందని ఆ విధానాలపై పోరాటం చేయాలని కార్మిక సంఘాల జిల్లా సమావేశం తీర్మానించింది. ఆదివారం రామనగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన జాతీయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జక్కుల రాజు గౌడ్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు నున్న అప్పారావు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎస్. రావు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్యాంసుందర్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు మైముదా లు మాట్లాడుతూ కార్మికులు 100 సంవత్సరాల క్రితం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను చట్టం చేసి అమల్లోకి తీసుకువచ్చేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధం అయిందని దీనికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలను అనిచి వేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తుందని వారు విమర్శించారు. 2025 26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసింది, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి, సామాన్యులపై బారాలు మోపి కార్పొరేట్ గుత్తా సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయలు




రాయితీలు ప్రకటించింది అన్నారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షనా రహితంగా అమలు చేస్తుందనీ, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుకకు తిప్పి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షి ంచుకునేందుకు, కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని, దానిని జయప్రదం చేయడం కోసం ఈనెల 27వ తేదీన కాకతీయ యూనివర్సిటీలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కార్మిక సంఘాల నాయకులు పుల్ల అశోక్,ఎన్ రజిత, గుంటి రాజేందర్, ఆర్ కుమార్, మంద మల్లేశం, డి. భానునాయక్, ఆర్. దుర్గాప్రసాద్, ఏ. మల్లయ్య ఆర్ వంశీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

*భీమదేవరపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ముల్కనూరులో టిఆర్ఎస్ రజితోత్సవ సభ పోస్టర్ బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఆదివారం రోజున తెలంగాణ స్థూపం వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వంగ రవీందర్ తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27న ఎలుకతుర్తిలో జరిగే హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రజిత ఉత్సవ సభ ఏర్పాటు చేయగా పది లక్షల అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భీమదేవరపల్లి మండల నుండి కేసీఆర్ అభిమానులు 15 వేలకు పైగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడిశెట్టి కుమారస్వామి అప్పని బిక్షపతి దార్నా శ్రీనివాస్ మాడుగుల అశోక్ రజనచారి అంబాల చక్రపాణికండే సుధాకర్ ఎర్ర జోవినయ్ పాల్గొన్నారు

# గ్రామాల్లో మొదలైన ఇందిరమ్మ ఇండ్ల పైరవీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామాల్లో అప్పుడే పైరవీలు మొదలయ్యాయి. ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తీసుకున్న పేదోడికి ఇందిరమ్మ ఇల్లు అన్న నినాదం బాగానే ఉన్న గ్రామాలకు వచ్చే సరికి పథకం నీరుగారి పోయే అవకాశం ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖాళీ స్థలం ఉన్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.వడ్డించే వాడు మనవాడు అయితే తిండికి కొదవ లేదు అన్న చందంగా మండలములో నెలకొంది. ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక ఎమ్మెల్యే ఆదేశాను సారం ఈ నెల 16 న మండల ప్రత్యేక అధికారి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలానికి 803 ఇండ్లు మంజూరి అయినట్లు సమీక్షలో తెలిపారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేయాలని గ్రామ కార్యదర్శులకు గతములో మండల స్థాయి అధికారి ఆదేశించారు. సమయం తక్కువ ఉండటంతో కొందరు కార్యదర్శులు గ్రామాల్లో ఉన్న చోటా మోటా నాయకులను కలిసి వారికి అనుకూలంగా ఉన్న వారిని ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో వారికి తెలియకుండా కమిటీలో పేర్లు నమోదు చేయడముతో వారు అవాక్కు అయ్యారు.కొన్ని గ్రామాల్లో పదవిలో భర్తలు కొనసాగుతుండగా, భార్యల పేర్లు ఇందిరమ్మ కమిటీలో రాయడం ఏంటని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అన్ని గ్రామాల నుండి కమిటీల ద్వారా ఎంపికయ్యే అర్హులైన వారిని మాత్రమే జాబితా తయారు చేసి పంపాలని ఆదేశించినట్లు సమాచారం. కానీ ఒక్కొక్క గ్రామములో ఒక్కో రకంగా నాయకుల చెప్పు చేతల్లో నుండే అనర్హుల జాబితా తయారు చేసి మండల స్థాయి అధికారికి పంపినట్లు అసలు అర్హులు ఆరోపిస్తున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో బంగ్లాలు ఉన్న వారి పేర్లు జాబితాలో వచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు ఉన్న వారిని కూడా జాబితాలో సిద్ధం చేశారని ఆయా గ్రామాల్లో ఆరోపణలు వినబడుతున్నాయి. గతములో లబ్ధిపొందిన వారి పేర్లు కూడా మళ్ళీ అర్హుల జాబితాలో రాసి పంపినట్లు సమాచారం.ఇంకా కొన్ని గ్రామాల్లో చోటా నాయకులు అమ్యామ్యలకు కూడా కక్కుర్తి పడి ఇండ్లు ఇప్పిస్తామని పైరవీలు చేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కృషితో మండలానికి ఎక్కువ ఇండ్లు మంజూరి ఐన మండల,గ్రామ స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు చేపట్టే అనర్హుల ఎంపిక వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని స్వయాన కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పార దర్శకత పాటించి గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులకు కేటాయించాలని మండలములోని ఆయా గ్రామాల ఇండ్లు లేని పేదలు కోరుతున్నారు. అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ప్రతి సంక్షేమ పథకాన్ని మండలములో ముందు వరుసలో పెడుతున్న అధికారులు మాత్రం దానికి విరుద్ధంగా పని చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మండలములో ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

# రైతులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఐనవోలు,ప్రభాతవా

రైతు సంక్షేమానికి పాటుపడుతూ వారు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రె స్ ప్రభుత్వం రైతులకు అండగా ని లుస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆ దివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఐకెపి ద్వారా జల చైతన్య గ్రామైక్య సంఘంతో పాటు గర్నపెల్లి గ్రామంలో నందనం ఎఫ్ఎ స్ సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి,తె లంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు.అ నంతరం వెంకటాపురంలో రూ.35 లక్షలతో పాటు గర్న పెల్లి గ్రామంలో రూ. 70 లక్షలతో నిర్మించిన సిసి రో డ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ దే శంలో ఎక్కడా లేని విధంగా సన్నా లకు బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు.కల్లానికి వచ్చిన ప్రతీ గింజను జాగ్ర త్తగా చూసుకునే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని అ న్నారు.సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.25 లక్షల మంది రైతులకు ఒక ఏడా దిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా,500బోనస్ అంది స్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.వాతా వరణ పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అం దుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచిం చారు.తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతు లను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాయాని ఆరోపించారు.బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రా లలో ఎందుకు సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రైతు సంక్షేమనికి ప్రభుత్వం కృషి చేస్తుం టే బిజెపి అడ్డు పుల్లలు వేయకుండా సహకరించాలని హితవు ప లికారు.వెంకటపురం కి రూ.50 లక్షల సిసి రోడ్లకు త్వరలోనే మం జూరు ఇస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ నిధులతో మహిళా భవన నిర్మాణం,ఎస్సీ కాలనీ రోడ్డు,బోర్ వెల్ ను వీలైనంత తొందరలో ఏ ర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడిశ్రీనివాస్,ఎంపీఓ రఘుపతి రెడ్డి, ఏవో సునీల్ కుమార్,సెర్ప్ ఏపీఎం శ్రీనివాస్,మాజీ ఎంపిపి కట్టా మనో జ్ రెడ్డి,జఫర్గడ్ పీఏసీ ఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు, సొసైటీ డైరెక్టర్లు,సెర్ప్ సీసీ ఎయ్యు, సొసైటీ సీఈవో సంపత్, మ హిళా సంఘాల ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సమ్మయ్య

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శిగా తునికి సమ్మయ్యను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికై సమ్మయ్య చేసిన కృషిని గుర్తించి ఆయనకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ శక్తివంచన లేకుండా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు.

# ఘనంగా విద్యోదయ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో 2008 - 2009 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనంలో చదువు నేర్పిన ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను కలిసి వారి కష్ట, సుఖాలను



పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతి పూర్తి అయి 16 సంవత్సరాలు గడిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నా విద్యా సంస్థ విద్యోదయ విద్యా సంస్థలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, శేఖర్, రాములు, సంపత్, అశోక్, గోపి, రాజేష్ లతో పాటు పూర్వ విద్యార్థులు కాటిపల్లి తరుణ్, ఏబూసి ప్రశాంత్, మహమ్మద్ షబ్బీర్, శ్రీకాంత్, ఉడుగుల అభిలాష్, పొనగంటి నిఖిల్, మధుకర్, సాయి లత, హేమలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో టీచర్ల ప్రమోషన్స్,

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో టీచర్ ల ప్రమోషన్స్, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం టి.పి.టి.ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షుడు దుమాల రమానాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు .ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి హాజరయ్యారు . టి వి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న పాఠశాలలను రద్దు చేసి, ప్రైవేటు పాఠశాలల వ్యవస్థను రద్దు చేసి విద్యార్థులందరికీ సమానమైన, న్యాయమైన, శాస్త్రీయమైన విద్య అందించాలంటే "కామన్ స్కూల్ విద్యా విధానాన్ని" వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 56 పాఠశాలలకే వేలకోట్ల నిధులు కేటాయించి వేలాది పాఠశాలల అభివృద్ధికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అన్ని జిల్లాల్లో మంజూరు అయినప్పటికీ ఈ జిల్లాలో ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కిషన్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, దబ్బెడ హనుమాన్లు మందాడి శ్రీనివాసరెడ్డి, నూగురి దేవేందర్, జిల్లా కార్యదర్శి పార్వతి తిరుపతి, తాళ్లపల్లి శ్రీధర్, మైలారం తిరుపతి, చకినాల రామచంద్రం, ఎడ్ల కృష్ణ చైతన్య, బుస రాజేందర్, చకినాల భాస్కర్, సిద్దంశెట్టి శ్రీనివాస్ రమేష్ రెడ్డి రాంప్రసాద్, శ్రీనివాస్, లు పాల్గొన్నారు




# పార్టీ కార్యకర్తను పరామర్శించిన గుజ్జల రాజిరెడ్డి

**వీర్నపల్లి ప్రభాత వార్త:**



ఇటీవల గొల్లపల్లి గ్రామంలో బైక్ యాక్సిడెంట్ లో కాలికి గాయమైన వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్యాట్ల రవిని వీర్నపల్లి మండల అధ్యక్షులు గుజ్జల రాజిరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ బంజారు గ్రామశాఖ అధ్యక్షులు గుగులోతు విష్ణు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మల్యాల అశోక్, ప్యాట్ల మల్లయ్య తో కలిసి పరామర్శించటం జరిగింది,ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను అన్నివిధాలా ఆదుకుంటుందని అన్నారు

# మహనీయుల జయంతోత్సవ సభ

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**

నెల 30 న మహనీయుల జయంతి ఉత్సవ సభను ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ కన్వీనర్ రాకేష్ ఆదివారం పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయం లో శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా సంబంధిత కరపత్రాలు ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పూటూర్రి వెంకటరమణా రెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్, నాయకులు మామిడి సంజీవ్,రెడ్డి సంఘం జిల్లా నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,దళిత సంఘాల జిల్లా నాయకులు పసుల వెంకన్న,కాసుపాక శంకర్,మాజీ సర్పంచ్ లు ముత్యం అమర్ గౌడ్,ఎలుక లక్ష్మి స్వామి,మాల మహానాడు మండల అధ్యక్షులు ఎలుక రామస్వామి, మండల అధ్యక్షులు మంద రాజు,ప్రధాన కార్యదర్శి,సావనపెల్లి శంకర్,మైనార్టీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఉస్మాన్,యువజన సంఘాల నాయకులు మామిడిరాజు, విజయ్,మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ అందిస్తూ కొలువులు అందించే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్ అన్నారు . ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ , జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ (జీఐజెడ్) సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అర్హతలు ఎంపిక విధానం తెలంగాణలోని గుర్తింపు పొందిన కాలేజీల నుంచి జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ చేసి, వయసు: 2138 ఏళ్ల మధ్య ఉండాలి.ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో జీఎన్ ఎం అభ్యర్థులకు కనీసం 3 ఏళ్ల ప్రొఫెషనల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ ఉండాలన్నారు .వృద్ధుల సంరక్షణ, పాలియేటివ్ కేర్ లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పనిచేయడం ఇన్‌పేషెంట్ అనుభవంగా ప్రాధాన్యత ఇస్తారు.ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్ , జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్ , కార్డియాలజీ, వార్డు, జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు, నియోనాటాలజీ, న్యూరాలజీ , ఆర్థోపెడిక్స్ , ఓటీ ,సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలన్నారు.గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉందన్నారు .ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లో బీ1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుంది. జర్మన్ యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ అసిస్టెంట్లుగా పని చేస్తారు. ఎంపిక అయిన వారికి నెలకు రూ. రెండు లక్షల జీతం అందించడం జరుగుతుందన్నారు.గుర్తింపు వరకు పనులకు ముందు 2300 యూరోలు (నెలకు రూ. 2.2 లక్షలు) జీతం అలాగే గుర్తింపు తర్వాత పన్నులకు ముందు 2800 యూరోలు (2.6 లక్షలు నెల) జీతం అందించబడుతుంది అని తెలిపారు. (ఓవర్ టైమ్ అలవెన్స్ లను మినహాయించి). వివరాలకు ఆసక్తిగల అభ్యర్థులు 94400 51581, 94400 48500, 94400 52081 సంప్రదించాలన్నారు . రెజ్యూమ్ ను ఈ నెల 25వ తేదీ వరకు ఈమెయిల్ చేయాలి అన్నారు. అదనపు సమాచారం కొరకు, జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో సంప్రదించాలనారు.

# నేడు ప్రజావాణి రద్దు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ రెండవ డివిజన్ విద్యారణ్యపురిలోని రోడ్డు నంబర్ 3 గుంతల మయంగా ఉండటంతో మాజీ కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తో



పాటు కాలనీ ప్రజల విజ్ఞాపన మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రీనివాస్ లావణ్య తో పాటు డివిజన్ స్థానికులు లక్మీరెడ్డి కిరణ్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,జగన్ మొహన్ రెడ్డి, స్వామి, తోట రాములు, మూల మధుసూదన్ రెడ్డి, రొండ్ల అశోక్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చవద్దు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చవద్దని, ప్రపంచ మానవాళి మానాన్ని కాపాడిన పద్మశాలీలను కాపాడుకోవాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ప్రముఖ ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్లలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పలు కుటుంబాలను పరామర్శించి న అనంతరం నేతన్న సెంటర్లో జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోనే ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఆత్మహత్యల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలు పరికిపండ్ల అశోక్ హాజరయ్యారు. . దారం దారాన్ని ఏకం చేసి బట్టలు నేసే సూక్ష్మ నైపుణ్యత వారికే ఉందని, పద్మశాలీలు అవని పై ఉన్న మానవాళి మానాన్ని కాపాడే బట్టలు తయారు చేయడం మాత్రమే కాకుండా ఈరోజు అంతరిక్షానికి వెళ్లే ప్రతి వ్యోమగాములకు సైతం బట్టలను తయారు చేసే పనిలో కీలకమైన ఒకే ఒక వ్యక్తి మన పద్మశాలి ముద్దుబిడ్డ మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇస్రో సైంటిస్ట్ గంజి వెంకటరమణ కావడం ప్రతి పద్మశాలి గర్వించదగ్గ విషయమని తెలిపారు. పద్మశాలీల ఆత్మహత్యల విషయంలో గత ప్రభుత్వాలు వ్యవస్థను భ్రష్టు పట్టించారని, ప్రస్తుత ప్రభుత్వం కొంతవరకు మెరుగైన చర్యలు తీసుకున్నప్పటికీ, ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణ స్థాయిలో అమలుపరిచే వరకు ప్రతి పద్మశాలి చైతన్యవంతులై సామాజిక ఉద్యమాలకు నడుం బిగించాలని అన్నారు. జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పద్మ పీఠం పత్రిక సంపాదకులు కొక్కుల భాస్కర్, యూత్ లీడర్ పత్తిపాక సురేష్, రమేష్, జనార్దన్,, వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మానకొండూర్ సీఐగా సంజీవ్ నూతన బాధ్యతలు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరర్ సిఐగా బి. సంజీవ్ నూతన బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ లక్ష్మీ మినారాయణ మల్టీ జోనల్ బదిలీలో భాగంగా హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. వరంగల్ జిల్లా సి ఎస్ బి లో విధులు నిర్వహిస్తున్న బి. సంజీవ్ అక్కడి నుండి మానకొండూర్ సీఐగా బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్ మాట్లాడుతూ.. నేర నియంత్రణకు మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరిట కోత విధిస్తే చర్యలు..

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**మానకొండూర్,ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరిట కోతలు విధిస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ఆదివారం మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్.



కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు పని చేయాలని, తరుగు పేరిట కోత విధిస్తే చర్యలు తప్పవు అన్నారు. వ్యాపారులు, దళారుల వద్ద ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. వేసవికాలం దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ప్లాస్టిక్ కవర్లతో నీడ ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ వందన, పార్టీ తాళ్లపల్లి సంపత్ గౌడ్, నల్ల శ్రీనివాస్, ముసుగు శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, ఎం రాజయ్య, పిట్టల శ్రీనివాస్,దేవేంద్ర, కొండ్ర సురేష్ రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొజ్జ రవి ఏకగ్రీవంగా ఎన్నిక

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గజ్జలకాంతం హాజరై మాట్లాడారు సంఘం పలు సమస్యలపై చర్చించిన అనంతరం జిల్లా అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శిగా కేశవపట్నం చెందిన బొజ్జ రవిని ఏక గ్రీవంగా ఎన్నిక జరిగింది. రవి మాట్లాడుతూ తన నియమాగానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జునస్వామి ప్రజలను చల్లంగా చూడు...

### ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మల్లికార్జున స్వామి ప్రజలను సుఖ సంతోషాలతో చల్లంగా ఉండేలా చూడు స్వామి అంటూ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేడుకున్నారు. ఆదివారం మండలంలోని లలితపూర్ గ్రామంలో గ్రామయాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మల్లికార్జున స్వామి పట్నాలు,జాతర మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్య నారాయణ పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మార్కెట్



చైర్మన్ మర్రి ఓదెలు, యాదవ సంఘం నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు, ఒగ్గుడోలు చప్పులతో ఘన స్వాగతం పలికి సన్మానం చేపట్టారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడు కున్నట్లు తెలిపారు. మల్లికార్జున స్వామి పట్నాలు జాతర లో భాగంగా యాదవ సంఘం కుటుంబ సభ్యులందరూ కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఏయంసి చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మర్రి కవిత, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి తిరుపతి, మహిళా మండల అధ్యక్షురాలు దూలం దేవేంద్ర వీరస్వామి, సాయిరి దేవయ్య, గూడాల మహేందర్ గౌడ్, కొండ్ర సురేష్, బండి మల్లేశం గౌడ్, కొత్తూరి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ఏగోలపు శ్రీనివాస్ గౌడ్, చలిగంటి ఓదెలు, బుర్ర శ్రీధర్ గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు నల్లింగి ఐలయ్య,ఉపాధ్యక్షులు మర్రి సదయ్య, ప్రధాన కార్యదర్శి మారంఐలయ్య, కార్యవర్గ సభ్యులు దాడి లింగయ్య, మర్రి కొమురయ్య, మర్రి లచ్చయ్య, దాడి మల్లయ్య, దాడి సంపత్,మదిగాని భూమయ్య, మర్రి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.


## రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.మొదట తీగలగుట్టపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లో, తర్వాత చామన్ పల్లి లో,దుబ్బపల్లి లో ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు దోపిడీకి గురయ్యారని క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు దోచుకున్నారని తెలిపారు. అప్పుడు దోచుకున్న వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని,రుణ మాఫీ చేసి చూపించిందని రైతు భరోసా ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,మూల రవీందర్ రెడ్డి,ఆకారపు భాస్కర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టిశ్రీనివాస్,శ్యామ్ సుందర్ రెడ్డి కొలగానిఅనిల్,కొలగాని శ్రీనివాస్,అట్టేపు వేణు,కిరణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, దీకొండ శంకరయ్య,జగ్గని కనుకయ్య,సిఏ మమత, పెద్దిగారితిరుపతి,కాంపెల్లి కీర్తి కుమార్, గంగుల దిలీప్,లింగంపల్లి మంగ,బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## సుందరగిరి విశ్వబ్రాహ్మణుల ఔదార్యం..

### పోచమ్మ ఆలయానికి రేకుల షెడ్డు నిర్మాణం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామం లో గల పోచమ్మ ఆలయం ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం నీడను కల్పించాలనే ఉద్దేశ్యం తో విశ్వబ్రాహ్మణ సంఘం సుందరగిరి వారి ఆధ్వర్యంలో రేకుల షెడ్డు



వేయాలని సంకల్పించారు. ఇందులో భాగంగా ఆదివారం రోజున గ్రామ పోచమ్మ దేవాలయం ముందు వర్షానికి, ఎండకు బోనాలు, మొక్కులు చెల్లించే భక్తులకు ఇబ్బంది కలగ కుండా దాదాపు 25 వేల రూపాయల విలువగల రేకుల షెడ్డు నిర్మాణం చేసినట్లు ప్రభాత వార్తకు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామ పోచమ్మ దేవాలయానికి సంఘం ఆధ్వర్యంలో షెడ్డు వేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాంపెల్లి వెంకటచారి, మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, గ్రామ కమిటీ సభ్యులు రామోజు చంద్రమోళి, కందుకూరి సత్యనారాయణతో పాటు గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గ్రానెట్ బండ జారి కింద పడి నెల గడిచింది

### పక్కకు తొలగించే వారు ఏరి?

### నిత్యం ప్రయాణికుల ఇక్కట్లు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ స్టేజీ సమీపంలో గ్రానేట్ బండను రోడ్డు పై నుండి తరలిస్తుండగా లారీ డ్రైవర్ అజాగ్రత్త వలన బండ జారి కిందపడిన విషయం తెలిసిందే. గత నెల రోజుల కిందట జరిగిన ఈ సంఘటన లో బండ రోడ్డు మీదే ఉండటం వలన రోడ్డు రవాణా కు ఇబ్బందిగా మారింది. ఈ బండ తొలగింపు విషయం లో అసలు పట్టించుకున్న నాథుడే లేడు. ఈ రోడ్డు మీద కనీస నిబంధనలు పాటించకుండా, ఇష్టారాజ్యాంగా గ్రానెట్ బండలు తీసుకెళ్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. లారీ సామర్థం, పర్మిట్, పర్మిషన్ లేకుండానే గ్రానేట్ సురులు లక్షలాది రూపాయల వ్యాపారం చేసుకుంటున్నారని అంటున్నారు. అధికారులు కనీస తనిఖీలు చేయడం లేదని, ప్రాణ నష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. సంఘటన స్థలం లో లారీ ముందు భాగం, వెనుక భాగం, గ్రానెట్ బండ రాయి మూడు వేర్వేరుగా పడి ఉన్న దృశ్యాలు భయానకాన్ని కలిగించాయి



## బైక్ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎడ్ల క్రాంతి కుమార్, ఎడ్ల కరుణాకర్ అను ఇద్దరు సోదరులు భీంపల్లి మత్తడి సమీపంలో జరిగిన బైక్



ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఎడ్ల క్రాంతి కుమార్ తన సోదరుడు కరుణాకర్ ను జమ్మికుంటలో ట్రైన్ ఎక్కించడానికి కమలాపూర్ నుండి బైక్ పై ఇద్దరు వెళుతుండగా భీంపల్లి చెరువు మత్తడి సమీపంలో కారు బైకు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న కరుణాకర్, క్రాంతి కుమార్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న సిఐ హరికృష్ణ ఘటన స్థలానికి చేరుకుని వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. క్రాంతి కుమార్ సింగరేణి ఎంప్లాయ్ గా పనిచేస్తున్నాడు. కరుణాకర్ ఢిల్లీలో ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇట్టి ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని సిఐ హరికృష్ణ తెలిపారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### -- తహశీల్దార్ రమేష్ బాబు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని జమ్మికుంట మండల



తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, నాణ్యమైన సరుకును సెంటర్ కు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ లు మొగిలి, రంజిత్, సరిత, శ్రీనివాస్, మహిళా సంఘాల నాయకులు భాగ్యలక్ష్మి, కోమల, లక్ష్మికాంత, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపల్లిలో జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లె లో ఆదివారం చలివేంద్రాన్ని జన వికాస ఆధ్వర్యంలో ఇదే గ్రామానికి చెందిన బోనగిరి జ్యోతి శ్రీనివాసుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి మాట్లాడుతూ బాలవికాస చేస్తున్న సేవలను అభినందించారు. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, తాజా, మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ లు మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. తమ వంతుగా కూడా తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు శిరీష, కొలకాని రజిత, మేడిపల్లి రాజేశ్వరి, రేండ్ల హేమలత, పూరెల్ల లావణ్య, జమున, గుమ్మడి సుభద్ర, పర్వత అక్షిత, బొనగిరి ప్రశాంత్, రాకేష్, రేండ్ల రాకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ గ్రామ



శాఖ అధ్యక్షుడు, సీడ్స్ ఆర్గనైజర్ తల్లి కాంతమ్మ (60) గత ఐదు రోజుల క్రితం మృతి చెందారు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం ఆ గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వరలక్ష్మి, స్వామి, రాకేష్, కృష్ణ, కుమార్ తో పాటు పాల్గొన్నారు.

## 31 ఏళ్ల తర్వాత జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల కలయిక

### -- ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఆనాటి విద్యార్థులు నాడు తాము చదువుకున్న పాఠశాలను చూసి తీపిగుర్తులను నెమరు వేసుకున్నారు. సుమారు 31 సంవత్సరాల తరువాత వారంతా కలిసి తమ ఉపాధ్యాయులను, తోటి మిత్రులను కలుసుకొని సందడి చేశారు. చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ 1993 - 94 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సందడిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్నప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకు న్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలు చేసి, ఆట పాటలతో రోజంతా సరదాగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువుల సేవలను కొనియాడుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పూర్వ ఉపాధ్యాయులు కాల్వ జనార్దన్ రెడ్డి, చంద్రయ్య, సీతారామయ్య, రాజేంద్రప్రసాద్, మల్లారెడ్డి, కృష్ణప్రియ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## 30న గ్రామపంచాయతి కార్మికుల జిల్లా సదస్సు

### -- సిఐటియు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదిన జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతి కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు. ఆదివారం సిఐటియు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పత్రిక ప్రకటనలు, మీడియా ప్రెస్ మీట్ లు వరకే పరిమితం కాకుండా, పంచాయతి కార్మికులందరికి నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే అన్ని గ్రామాలలో చెల్లించాలని, ఆన్ లైన్ లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని, వారికి కూడా రూ. 9,500 వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎన్డీగా రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమరయ్య, జిల్లా కమిటి సభ్యులు ఎలుకపల్లి సారయ్య, వడ్లూరి లక్ష్మినారాయణ, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య, గుగ్గిల రాములు, ఉమ్మడి శ్రీకాంత్, గరిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి లను ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు హాకి క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి. సజ్జు లను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఆరెల్లి రమేష్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే. రాజేష్, ఎస్. విక్రమ్, ఏం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిని యువ కార్మికులు సైనికుల్లాగా కాపాడుకోవాలి

**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు**

**-గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సు**

గోదావరిఖని, ప్రభాతవార్త:





వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన తెలంగాణలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయని, దీనిని అడ్డుకునేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలు చేసి రక్షి ంచుకుందామని, అందుకు యువ కార్మికులు సైనికులు లాగా ఐక్యంగా ఉండి సంస్థను కాపాడుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. ఆదివారం రామగుండం ఎన్టీపీసీలోని శ్రీ మయి ఫంక్షన్ హాల్ అమరజీవి మాదన నారాయణ హాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సింగరేణి యువ కార్మికుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేటు రంగంలో ఉన్న సింగరేణిని ఎందరో నాయకులు తమ జీవితాలను ప్రాణాలను త్యాగం చేసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థగా మార్చుకోవడం జరిగిందని ఆయన అన్నారు. నాటి నుంచి నేటి వరకు సింగరేణిలో అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల సంక్షేమం కోసం అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణిలో కార్మికుల హక్కులను కాపాడేది, సంస్థను రక్షి ంచేది, చరిత్ర కలిగిన యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణికి కొత్త గనులు రాకపోవడం మూలంగా ఉన్న గనులను ఓపెన్ కాస్ట్ లుగా మారుస్తూ, కార్మికుల సంఖ్య తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. కొత్త గనులు వస్తేనే సింగరేణికి మనుగడ కొనసాగుతుందని లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతోందని ఆయన అన్నారు. సింగరేణికి వచ్చే లాభాలు కార్మికుల సంక్షేమం కోసం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెందిన కోట్లాది రూపాయలను వాడుకుంటూ సంస్థకు నష్టం చేస్తుందని ఆయన ఆరోపించారు. సింగరేణికి బకాయి పడ్డ వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం, కొత్త గనులు రావడం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలు చేస్తుందని, దానికి యువ కార్మికులు అంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచిన తరువాత ఒక పద్ధతి ప్రకారంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువ కార్మికుల పిల్లలకు సిబిఎస్ఈ సిలబస్ బోదించేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని, ఈ విద్యా సంవత్సరంలో దీనిని అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికుల సొంత ఇంటి పథకం అమలు, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్‌ను జనరల్ అసిస్టెంట్‌గా మార్పు, మారు పేర్ల సమస్య, డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించడం కోసం ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వైవి.రావు మాట్లాడగా, ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఆర్జీ 2, 3 బ్రాంచి కార్యదర్శులు జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, బ్రాంచి కోశాధికారి ఎస్.వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతంలు పాల్గొన్నారు. సదస్సుకు గోదావరిఖని 5వ ఇంక్లైన్ చౌరస్తా నుంచి మెయిన్ చౌరస్తా, మార్కేండయ కాలనీ, గౌతమి నగర్ మీదుగా ఖాజీపల్లి శ్రీమయి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి ముందు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు పూల బోకె అందించి, శాలువా కప్పి నాయకులు స్వాగతం పలికారు. కళాకారులు ఎజ్జ రాజయ్య, లెనిన్, జూల మోహన్, జాలిగం రాజు తదితరులు సదస్సులో కార్మిక చైతన్య గేయాలు ఆలపించారు. ఈ సదస్సులో బ్రాంచి ఆఫీస్ బేరర్స్, ఫిట్ కార్యదర్శులు, యువ కార్మిక సోదర, సోదరీ మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని టిడిపి, టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మ దిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాంధీ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని బస్టాండ్ డిపో పరిధిలోని వెంకటేశ్వర్ల టెంపుల్‌లో చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చన చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంగెపు రాజు, టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్య క్షుడు ఎండి.వాజిద్, గుండబోయిన ఓదేలు, చిటికెల రాజలింగం, నారి, అజయ్, రమేష్ తదితరులున్నారు.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ రాక

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్ వో ఆర్ చట్టం 2025 పై సోమవారం ఎలిగేడు రైతు వేదికలో భూభారతి అవగాహన సదస్సుకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరవుతున్నట్లు ఎంపీడీవో భాస్కరరావు తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు. మండలంలోని రైతులు అధి కారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## రూ.25లక్షలతో ఏర్పాటు చేసిన సింగరేణి ప్రజా పార్క్ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధి తిలక్ నగర్ డౌన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద సింగరేణి ప్రజా పార్కును రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల వ్యయంతో సింగరేణి ద్వారా సింగరేణి ప్రజా పార్కును 3 నెలలలో తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవటం జరిగిందని అన్నారు. దీని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సిఎస్ఆర్ నిధులచే అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంతరావు, నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి ప్రకాష్, ముస్తాఫా, పొలసాని శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## ఎంపీ బండి సంజయ్‌కి ఘన స్వాగతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం పెద్దపల్లి పర్యటనకు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యంలోని సుల్తానాబాద్ చౌరస్తా వద్ద ఆపి బిజెపి సీనియర్ నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా బండి సంజయ్ ను, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేతను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, కందునూర్ కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను మహిళా నాయకురాలు సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కవిత సరోజిని, కవ్వంపల్లి కనకలక్షి ్మ, ఆరెలక్షి ్మ, తిరుమల, బిఆర్ఎస్ యువ విద్యార్థి నాయకుడు, యువ నాయకులు ఇరుగురాళ్ల శ్రావణ్, సాయి కుమార్, బుర్రి వెంకన్న, కోడి రామకృష్ణ, కొర్రి ఓదెలు, ఆవునూరి వెంకటేష్, కడమండ శ్రీహరి, బచ్చలి రాములు, కర్రావుల రామరాజు, గుడికందుల సతీష్, మీర్ ఫయాజ్ బి తదితరులున్నారు.

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్షి ్మపురం, ఎల్కలపల్లి గేట్‌లో శ్రీ కృష్ణ జైరామ యాదవ సంఘం కులస్తుల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మెండే పోచాలు, అధ్యక్షులుగా కేశవేణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌లుగా దబ్బెట సంతోష్, వేల్పుల అజయ్, కోశాధికారులుగా కేశవేణి వెంకటేష్, కొండ ఆంజనేయులు, సెక్రటరీలుగా మోతుకు సంజీవ్, జాయింట్ సెక్రటరీగా కేశవేణి రాకేష్, ముఖ్య సలహాదారులుగా వేల్పుల రాజయ్య, దబ్బెట మల్లేష్, సందనవేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అట్లా ధర్మయ్య, రేషవేణి సంతోష్, దాడి రాకేష్, కోరే అజయ్, కేశవేణి అజయ్, నంది శ్రీనివాస్, దాడి శ్రీనివాస్, నరిగే సదానందం, కొండా బాలరాజు, సందనవేణి అశోక్, దబ్బెట నరేష్, నంది రమేష్, మొగిలి లక్ష ్మణ్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం కులస్తులకు ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

# తాత్కాలిక అవసరాల కోసం రైతులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలం

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్**

చొప్పదండి-ప్రభాతవార్త:



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రం లోరైతులు తీసుకొచ్చిన వరి కుప్పలతో నిండిపోగా పక్కనే ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్టులో ఉన్న ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో చరవాణిలో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కదారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలికల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి-ప్రభాతవార్త:




చొప్పదండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షి తులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై ద్యుల రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాం బయ్య,. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల లు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అభినందిం చారు. అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యా యులు జంగం శ్రీనివాస్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు తమ పాఠశాల విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఎన్నో అవార్డులు పొందారని తెలిపారు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని కోరారు ప్రైవేటు పాఠశాలల కన్నా తమ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

## అందరిని పాపముల నుండి యేసు రక్షించును

**-బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:



లోకంలోని అందరిని తాము చేసిన పాపముల నుండి యేసు ప్రభు రక్షి స్తాడని బిషప్ డాక్టర్ గుండేటి శాంతి కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హోలీ షాలోమ్ చర్చిలో ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన దైవారాధనలో ఆయన పాల్గొని వాక్యోపదేశం చేశారు రెండువేల సంవత్సరాల కిందట సర్వ మానవాళి పాప విమోచన కొరకు ఏసుప్రభు శిలువలో తన ప్రాణమును పెట్టి మరణించి తిరిగి మూడో దినమున సజీవుడై లేచినారని తెలిపారు తనపై విశ్వాసం ఉంచిన అందరి పాపములను ఆయన ఎల్లవేళలా రక్షి స్తాడని తెలిపారు ప్రజలందరూ ప్రేమ అనురాగాలతో బ్రతకాలని అందులోనే నిజమైన సంతోషం ఉంటుందని అన్నారు ఆయన పరలోకమందుండి మన మంచి చెడులను వీక్షి స్తాడని తెలిపారు ఈ సందర్భంగా చర్చికి వచ్చిన వారందరికీ ఆయన ఆశీర్వచనాలను అందజేశారు

## కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనుబాబు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ అల్లం గోవర్ధన్ ఇటీవల మృతి చెం దగా, ఆయన కుటుం బాన్ని కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం పరామర్శించారు. ముందుగా అల్లం గోవర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-ఎస్సై మామిడాల సురేందర్**

చొప్పదండి-ప్రభాతవార్త:



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మామిడాల సురేందర్ హెచ్చరించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో వాహనాలను పోలీస్ సిబ్బంది తనిఖీ చేశారు ఈ నేపథ్యంలో నంబర్లేని వాహనాలను ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిని ట్రాఫిక్ రూల్స్ అధికారం ఇస్తున్న వారిని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా నిబంధనలను పాటించాలని అన్నారు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు

## విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారు

**ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ కూకట్ల కొమురయ్య**

జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారు అని ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ కూకట్ల కొమురయ్య పేర్కొన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు జగిత్యాల యందు చెలిమి కార్యక్రమంలో భాగంగా సోషల్ వెల్ బీయింగ్ మెంటల్ విల్ బీయింగ్ ఇన్ స్కూల్స్ అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ కూకట్ల కొమురయ్య మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యం చక్కగా ఉన్నప్పుడే విద్యార్థులు రాణిస్తారని అని జ్ఞాపకశక్తి నైపుణ్యాల అభివృద్ధి సామాజిక సర్దుబాటు ఏ విధంగా చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఏ రామానుజన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, నాయకులు గాజంగి రాములు, కట్టెకోల లక్ష మ్రణ్ , బత్తుల లక్ష్మీ మ్రనారాయణ, బండారి ఆంజనేయులు, కట్టెకోల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, కోలపురి శ్రీకాంత్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, లింగంపల్లి దేవదాస్, ఉదారం వేణు, మాచర్ల జగన్, వెల్మ కృష్ణారెడ్డి, చీకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి-ప్రభాతవార్త:



లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద కాట్నపల్లి ఆడబిడ్డఅనారోగ్యంతో మృతి చెందగా అనాథగా మారిన వారి కూతురుకి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి. అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, కట్టెకోల లక్ష మ్రణ్, బండారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు..

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

1991-1992 పదవ తరగతి బ్యాచ్ జగిత్యాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఓ ప్రవేటు బ్యాంకేట్ హాల్లో ఘనంగా నిర్వహించుకున్నారుఇట్టి కార్యక్రమం లో ఆచార్యులు శంకరయ్య ,వేణుగోపాల్ , సుబ్రహ్మణ్యం సార్ లు పాల్గొన్నారు పూర్వ విద్యార్థులలో కొప్పెర లింగారెడ్డి గిన్నెల కిరణ్ కొలగాని గోపి. వనమాల లక్ష మ్రణ్, రాజా ప్రవీణ్ గౌడ్ మరియు దండే సరిత అమరేశ్వరి అలాగే కంకణాల సరిత తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

చందుర్తి ఏప్రిల్ : 20 ప్రభాత వార్త: చందుర్తి మండల కేంద్రంతో పాటు మూడపల్లి,ఎనగల్, బండపల్లి, మల్యాల తదితర గ్రామాల్లోని చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసు క్రీస్తు మృత్యువునుజయించి పునరుత్థానం అయిన దినాన్ని ఖీఈస్టర్‌ఖీ పండుగగా వేడుకగా క్రైస్తవులు జరుపుకున్నారు. ఏసు క్రీస్తు ఖననం అయిన మూడో రోజున పునరుత్థానం చెందారని క్రైస్తవులు పేర్కొన్నారు. ఈ పునరుత్థాన దినమున చర్చి సర్వీసులు, ఫెస్టివ్ ఫ్యామిలీ మీల్స్, ఈస్టర్ గుడ్ల అలంకరణ, కానుకల బహు మానంతో వేడుకలు చేసుకు న్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, పాస్టర్లు, పెద్ద ఎత్తున


క్రైస్తవులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఊరి గాని ఊర్లో ప్రాణాలు విడిచిన వ్యక్తి

కొనరావుపేట, ప్రభాతవార్త. మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఊరు గాని ఊర్లో ప్రాణాలు విడిచాడు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘ టనకు సంబంధించి పొడిచేడు గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మామిడిపల్లికి చెందిన తీపి రెడ్డి సుదర్శన్ రెడ్డి (40) గత కొంత కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలోనే భార్య పిల్లలను వదిలేసి ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లడం అలవాటుగా మారిందని తెలిపారు. అదేక్ర మంలో శని వారం రాత్రి పొడిచేటి వద్ద బస్సు దిగి బస్టాప్‌లో పడుకు న్నట్లు గ్రామస్తులు తెలిపారు. అపరిచిత వ్యక్తి బస్టాప్ షెల్టర్‌లో తచ్చాడుతున్న విష యాన్ని గమనించి ఆరా తీయగా, మద్యం మత్తులో ఉన్న వ్యక్తి సరైన సమాధానాలు చెప్పలేకపో యినట్లు గ్రామస్తులు చెబుతు న్నారు. తీరా ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని చూసిన గ్రామస్తులు అతని దగ్గరకు వెళ్లి చూడగా, చనిపోయినట్లు నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి అతని సెల్‌ఫోన్ ద్వారా అతనికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకో వడానికి ప్రయత్నించగా, సెల్ స్విచ్ ఆఫ్ అయింది. ఛార్జింగ్ పెట్టి అనంతరం వాకబు చేయగా, సమాచారం లభించిందని అన్నారు. భార్య, బంధువుల కోరిక మేరకు అతని మృత దేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోత్కూర్ పోలీసులు తెలిపారు.



# రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది దంపతులు

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు సృష్టితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

# సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 జాతీయ పూర్వ అధ్యక్షులు, ఆల్ ఇండియా లీ యాపి అడ్వైజరీ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్ ఎండీఆర్‌టి అండ్ గెలాక్సీ క్లబ్ పూర్తి చేసిన సందర్భంగా హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లియాపి సౌత్ సెంట్రల్ జోన్ ఐటి చైర్మన్ ఆకుల సురేష్, రామగుండం శాఖ లియాపి ఉపాధ్యక్షులు, క్లియా ప్రధాన కార్యదర్శి భాస్కర కుమారస్వామి, లియా ఫి రామగుండం శాఖ ప్రధాన కార్యదర్శి కటకం సతీష్ తదితరులున్నారు.



# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ విప్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు

చందుర్తి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం వివాహ వార్షికోత్స వ శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు శాలువతో సన్మానించి వివాహ వార్షికోత్స వ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోట్టే ప్రభాకర్ నాయకులు దారం చంద్రం, పొంచెట్టి శంకర్, చింతపల్లి రవీందర్ రావు, పులి సత్యం గౌడ్, లింగంపల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## రాజన్న ఆలయ పునర్నిర్మాణంలో దర్గాకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి

బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు

వేములవాడ టౌన్-ప్రభాతవార్త:



వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్ కు దర్గాకు ప్రత్యేక స్థలం కేటాయింపు పై బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మీడియా ద్వారా విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 400 కోట్ల రూపాయలతో దక్షి ణ కాశీగా పిలవబడే శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధపడింది ఇట్టి అభివృద్ధిలో భాగంగా దేవాలయం అంతర్ ప్రాంగణంలో కొన్ని కట్టడాలను తొలగించి దేవాలయ ప్రాంగణ విస్తరణ అనంతరం తిరిగి పున ప్రతిష్ట చేయడానికి సిద్ధపడినట్లు ప్రభుత్వ పెద్దలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. వేములవాడ దేవాలయం మహా పుణ్యక్షేత్రమైనది స్థల పురాణం శాసనాల ప్రకారం వేద పండితులు నియమి నిష్ఠలతో యజ్ఞ హోమాలతో వేదమంత్రోచరణతో దేవాలయాన్ని చాలుక్యుల కాలంలో దేవాలయం నిర్మించి స్వామి వారి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది ఇంతటి వైభవోపేతమైన దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. రానురాను స్వామివారిని నమ్మకంతో లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున దేవాలయ విస్తీర్ణం పెంచుతున్నప్పుడు ఆ దేవాలయంలో అంతర్ ప్రకారాలను కొన్ని నిర్మాణాలను తొలగిస్తున్నప్పుడు ఒక దురుద్దేశంతో కోట్లాదిమంది హిందువులు పూజించే ఆ పరమశివునికి ప్రతిరూపమైన లింగాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి యొక్క దర్గాను కూడా విస్తీర్ణంలో భాగంగా తొలగించి తిరిగి దేవాలయ విస్తరణ అనంతరం నిర్మించుకోమని లేదా ఆలయం బయట రెండు మూడు గంటల స్థలం కేటాయించి ఆ దర్గా నిర్వహణ జరుపుకోమని ఆ దర్గా నిర్వహణ చేసుకునే కుటుంబానికి సూచన చేయవలసిందిగా మనవి చేస్తూ ఎందుకంటే ఆ దర్గాలో ఉన్న సమాధి వద్ద చాలా సందర్భాల్లో మాంసాహారం నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది కనుక దానివల్ల దేవాలయ పవిత్రత దెబ్బతింటుంది కనుక దీనిపై ప్రభుత్వం వెంటనే ఆలోచించి అందరి పక్షాన ఒకే రకమైన వ్యవహారం చేయాలని దేవాలయ అభివృద్ధికి నిర్మోహమాటంగా సహకరించే కోట్లాది హిందువుల మనోభావాలను గౌరవించాలని కేవలం దేవాలయం పట్ల వివక్షత చూప కుండా అభివృద్ధిలో భాగంగా దర్గాను కూడా తరలించి దేవాలయం మరింత విస్తరణ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని మనవి చేస్తూ మీడియా ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము అన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ప్రారంభించారు. లో వోల్టేజీ కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

**- జిల్లా విద్యాధికారిని డి.మాధవి**

**- పిఎంశ్రీ పారుపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన విద్యను అందిస్తుందని జిల్లా విద్యాధికారిని డి.మాధవి అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.సదానందం అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారిని డి.మాధవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందించేందుకు ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయిస్తూ, సమాజంలో వస్తున్న నూతన పోకడలకు అనుగుణంగా విద్యా విధానంలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని, పారుపల్లి పాఠశాల పిఎంశ్రీకి ఎంపికై పెద్ద ఎత్తున నిధులు సమకూరుతున్నందున ప్రజలందరూ వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.హరి ప్రసాద్, ముత్తారం ఎస్ఐ జి.నరేష్, ఎఎంసి చైర్మన్ నీలం శోభ, లక్కారం జడ్పిహెచ్ఎస్ సీనియర్ ఉపాధ్యాయులు రాపల్లి రాజేశ్వర రావు, ఉపాధ్యాయులు కె.అంజయ్య, ఎన్.భాగ్యశ్రీ, ఎస్.సమత, కుల్ల రాజేందర్ తదితరులున్నారు.






# యేసు క్రీస్తు త్యాగం గొప్పది

**-ఆయన సమాధిలో నుండి లేచి పునరుత్థానుడయ్యాడు**

**-ఈస్టర్ వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు**

మంథని ప్రభాతవార్త:



ఏసుక్రీస్తు త్యాగం గొప్పదని ఆయన సిలువలో మరణించి సమాధి చేయబడి మూడో రోజు సమాధి నుండి లేచి పునరుత్థానుడయ్యాడని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలని సీయోను చర్చిలో ఆయన మాట్లాడుతూ మరణాన్ని గెలిచిన యేసుక్రీస్తును ఆరాధించడం ఎంతో భాగ్యమని ప్రేమ, సహనం,శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అనిమానవవాళికి ప్రేమ శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు మానవులందరి పాప క్షమాపణ కోసం సిలువ మరణం పొందాడని అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. స్థానిక పాస్టర్ దూడ మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన ఘట్టమని ఇది అతని దైవత్వానికి శతాబ్దాల క్రితం చేసిన ప్రవచనాల నెరవేర్పుకు అంతిమ రుజువు ఇది విశ్వాసులకు ఆశ కొత్త జీవితానికి చిహ్నంగా ఉంది మరణం అంతం కాదని పరలోకం నిత్యజీవం ఉందని నిరూపిస్తుందన్నారు. యేసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని తను నమ్మిన సిద్ధాంతం కోసం తనను విశ్వాసించిన వారి కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహా నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు శీను బాబు స్వీట్లు తినిపించి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ మహేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈస్టర్ ప్రత్యేక గీతాలను సీయోను క్వాయర్ బృందం ఆలపించారు. అనంతరం ఈస్టర్ ప్రేమ విందు సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంటరి రాజు, సాధుల శ్రీకాంత్, కొయ్యల దేవేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మగ సీడ్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి**

ముత్తారం, ప్రభాతవార్త:



మండలంలోని రైతులు పండించిన మగ సీడ్ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి కోరారు. మండలంలోని ముత్తారం, ఓడేడు, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, ఇప్పల్లపల్లి, సీతంపేట, పారుపల్లి, కేశనపల్లి, పోతారం, మైదంబండ, లక్కారం, మచ్చుపేట గ్రామాల్లోని రైతులు ఎక్కువ శాతం ఆడ, మగ వడ్ల సీడ్ పండించారని, మగ సీడ్ వడ్లను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి, మద్ధతు ధర ఇవ్వాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన నరోజు సత్యనారాయణ వనమాల దంపతుల కుమార్తె వికిత అఖిల్ కుమార్‌కు ఇటీవల వివాహం జరిగింది. కాగా నూతన వధూవరులను ఆదివారం కాంగ్రెస్ యువ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

## బంజారు గ్రామంలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని బంజరు గ్రామంలో ఆదివారం రోజు సీఎం రిలీఫ్ ఫండ్ 27500 రూపాయల చెక్కును మునిగే ప్రమీల అశోక్ కు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బంజేరు గ్రామ శాఖ అధ్యక్షులు పర్లపల్లి దేవయ్య,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,పర్లపల్లి మల్లయ్య, గుగులోత్ రవి, ఆంగోత్ తులసి రాం,తుడుం జలంధర్ తదితరులు పాల్గొన్నారు



## పొలాస అనంతారం రహదారిపై రోడ్డు ప్రమాదం

**-పలువురికి గాయాలు**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలస అనంతారం రహదారిపై కారు లారీ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నిర్మల్ జిల్లా దిలావారుపూర్ గ్రామానికి చెందిన విస్తాపురం భూమేష్ కోడే మధు మరో ఇద్దరికి రక్త గాయాల అవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కారులో ప్రయాణిస్తున్న వీరు అందరూ ధర్మపురి దేవస్థానానికి దర్శనానికి వెళ్లి ఎర్టిగా కార్ వస్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది ప్రమాదంలో కారు డ్రైవర్ ఇరుకపోవడంతో అది గమనించిన స్థానికులు గుగ్గుల్ల శ్రీపాల్ కట్ల మోహన్ బత్తిని మహేష్ సాల్లూరి రవి డ్రైవర్ని బయటకు తీసి కాపాడారు లారీ డ్రైవర్ నిరక్ష్యంగా వాహనాన్ని నడపడంతో ప్రమాదం జరిగిందని ఫిర్యాదుదారుడు కదం శ్రీరామ్ తండ్రి పేరు నరసింహారావు నిర్మల్ జిల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

## వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఉంటాయని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు జగిత్యాల రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాస లో పనిచేస్తూన్న మొహమ్మద్ సలామొద్దీన్ స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం ) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా గా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సలామొద్దీన్ 29 ఏళ్ల సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని పాఠశాలలో మౌలిక వసతులు కూడా ఎంతో కృషి చేశారని వారన్నారు సలామొద్దీన్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమోళి మాజీ సర్పంచ్ నందయ్య డీసీఈబీ సెక్రెటరీ మురళీ మోహన్ చారి మండల విద్యాధికారులు గాయత్రి నరేశం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు గంగా నరసయ్య టి పి టి ఎఫ్ నాయకులు రమేష్ రామచంద్రం డిటిఎఫ్ నాయకులు నరేందర్ బయలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్ తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు,



# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఆదివారం మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో మున్సిపల్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూఅఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకురాజ్యాంగ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు, రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందేందుకు, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, అహింసాయుతంగా దేశ స్వాతంత్రం కోసం కృషి చేసిన గాంధీజీ ఆశయాల సాధన కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నిర్వహిస్తున్నామని అన్నారు.స్థానిక సంస్థల పాలక మండలి లేకపోవడం తో స్థానిక సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, త్రాగు నీరు, వీధి దీపాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పై ఉంది.కలెక్టర్ చొరవ తీసుకొని,మున్సిపాలిటీ లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వీధి దీపాల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలి.వీధి దీపాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీలో ప్రతి రోజు త్రాగు నీరు అందించినం..రూ.200లకే ఇంటింటికీ నల్ల కనెక్షన్ అందించినం..రేషన్ కార్డు ఒక హక్కు గా ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డు జారీ చేస్తుంది.రేషన్ కార్డు ల జారీలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలి..కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది.. సన్న బియ్యం పంపిణీ తో నిరుపేద వర్గాలు సంతోషంగా ఉన్నారు.2008 09 లో జగిత్యాల నియోజక వర్గంలో ఇళ్లు లేని నిరుపేద వర్గాలకు స్థల సేకరణ చేపట్టి, 4000 మందిని ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినం.టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేస్తే కాంగ్రెస్కు పేరు వస్తుందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చింది.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇళ్లు తొలగించి నిర్మాణం చేపట్టారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూమ్ అందజేయాలి..ఇళ్ల నిర్మాణలు తొలగించిన 1600 మంది లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం 50 కోట్లు అవసరమని, నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించిన.. ఈమేరకు కలెక్టర్ నివేదిక సైతం అందజేశారు.దశాబ్దాల కాలం లో బీ ఆర్ ఎస్ మౌలిక సదుపాయాలు కల్పించలేదు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తుండడం పై హర్షం వ్యక్తం చేస్తున్న..బీ ఆర్ ఎస్ నాయకులు కేవలం రాజకీయ ప్రయోజనాలకి ప్రాధాన్యం ఇచ్చారు అని విమర్శించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలన్నారు. జగిత్యాల గాంధీ నగర్ లో ఈ నెల 22 న జై బాపు జై భీమ్ జై సంవిధా న్ కార్యక్రమం నిర్వహించనున్నామని, కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ , గజంగి నందయ్య జిఆర్ దేశాయ్, బండ శంకర్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మనసుర్, కమటాల శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ధర్మపురి వార్త

## ఘనంగా ఎపి సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వెల్గటూర్ మండల టిడిపి మాజీ అధ్యక్షులు రాయంచు సదాశివ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రయాణికులకు నిమ్మరసం స్వీట్లు పంపిణీ చేసి చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర,కృషి పట్టుదల ఉన్న నాయకుడు, సాంకేతికతను ప్రజలకు అందించి ప్రభుత్వ సేవలు సులభతరం చేసిన మహానుభావుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సముద్రాల రమేష్ గుప్తా,ముత్యం శ్రీను, అభిమానులు చంద్రయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ సాయి, జాడి లక్ష్మణ్, శేఖర్,మల్లయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఈశ్వర్ జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను పెగడపల్లిలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న , మండల నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ స్పందన

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఆదివారం యశోద ఆసుపత్రి సోమాజిగూడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు తరలిరావడంతో వైద్యులు దీర్ఘకాలిక వ్యాధులు బిపి రక్త పరీక్షలు వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచే పల్లి కార్డియాలజిస్ట్ వైద్యుడు ప్రమోద్ జనరల్ ఫిజీషియన్ నిఖిల్ స్థాయి బృందం వారి ఆధ్వర్యంలో మోకాళ్ల నొప్పులు గుండె పరీక్షలు చేసి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా యశోద ఆసుపత్రికి వస్తే నయం చేస్తామన్నారు గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యశోద ఆసుపత్రి వారికి మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు ఈ మధ్య శిబిరంలో మునీధర్ రావు జగన్నాథరావు యశోద ఆసుపత్రి స్టాప్ సురేష్ నర్సింగ్ వైద్యుడు జయదీప్ లతోపాటు ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా గండి వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు ..యంత్ర ప్రతిష్ఠ

స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలము లో నీ రేచపల్లి గ్రామ శివారు లో స్వయంభూ గా వెలసిన క్షేత్రం.గండి వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఆదివారం ప్రతిష్టాంగన్యాస హోమములు ఉదయం 9.45కు ఉత్తరాషాఢ నక్షత్రయుక్త మిధునలగ్న సుముహూర్తమున యంత్ర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, మహదాశీర్వచనము, పండిత సన్మానము, తీర్థప్రసాద వితరణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు జంగిలి జగన్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,టాటా ఏస్ యూనీయిన్ సభ్యులు భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు, మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి ఆలయం లో వేంకటేశ్వర స్వామి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఉత్సవాల్లో ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు , రామాచార్యులు భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా గౌతమ్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం వివేకా నంద మినీ స్టేడియంలో నిర్వహి స్తున్న గౌతమ్ హై స్కూల్ ఆధ్వర్యంలో అన్యువల్ డే సెలబ్రేషన్ కార్యక్రమానికి హాజరైన తాజా మాజీ మున్సి పల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అనంతరం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు , మరియు ఉత్తమ నృత్యాలు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం తాజా మాజీ చైర్పర్సన్ కు సన్మానించారుఈ కార్యక్రమంలో గౌతమ స్కూల్ అధినేత కంది కైలాసం అన్నపూర్ణ గారు, ప్రొఫెసర్ రవి గారు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రేమలత సత్యం, మాజీ కౌన్సిలర్ రేణుక మొగిలి, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని రైతులు కోరగా ,త్వరలోనే ఎటువంటి వివాదం లేని ప్రభుత్వ స్థలాన్ని కొనుగోలు కేంద్రం కొరకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, పాలక వర్గ సభ్యులు చెట్ల కిషన్, దేశెట్టి లక్షీ్మరాజం, లింగంపల్లి మహేష్, అంజి నాయక్, శ్రీరామ్ అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి శోభారాణి, ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, పూసల తిరుపతి, బండారి శ్రీనివాస్,ఆకుల విష్ణు, ఇస్లావత్ రవి నాయక్ ,మందపల్లి అంజయ్య ,మంద సత్తయ్య పట్నాటి నవీన్, మామిడాల రామాంజనేయులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు శశి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

చంద్రగొండ ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ఘనంగా ఈస్టర్ వేడుకలు ఆదివారం నిర్వహించుకున్నారు అందులోనే భాగంగా గానుగపాడు సీఎస్ఐ చర్చి నందు పాస్టర్ రెవరెండ్. ఆంద్రోస్ ఈస్టర్ పండగ ను గూర్చి విశ్వాసులకు బోధించిన ముఖ్యముగా పాపుల కోసం తన ప్రాణాన్ని అర్పించి మూడవరోజు లేచిన ఏసుప్రభును గూర్చి వివరించినారు ఈ సందర్భంగా శనివారమే మందిరాలను మామిడి దోరణాలు మల్లె పూలతో ప్రార్థన మందిరాలను అలంకరణ తో చర్చిలను ముస్తాబు చేసి తిరిగి లేచిన దేవుని ఆరాధించి. సంతోషం తో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు

# సజీవుడుగా తిరిగి లేచిన పునరుద్దానవంతుడు..లోక రక్షకుడు ఏసుప్రభు

## - ఘనంగా ఈస్టర్ వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడు రోజులకు సజీవుడుగా తిరిగి లేచి పునరుద్దానవంతుడు, లోక రక్షకుడు ఏసుప్రభు అని పాస్టర్ జోజి అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో గెస్సమనే ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలను కరుణపురం పాస్టర్ జోజి బ్రదర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రార్థన మందిరంలోని క్రైస్తవ సహోదరులు, సహోదరిమనులు వేకువ జామున ఉదయకాల సమయమున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జోజి వాక్యాల ద్వారా మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక పాపముల నిమిత్తము తనను తాను సిలువలో మరణించిన తిరిగి మూడు రోజుల తర్వాత ఏసుక్రీస్తు తిరిగి పునరుద్దానుడిగా ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవ సహోదరి ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. సంగీత సాహిత్యాలతో ప్రత్యేక ప్రార్థనలు, పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, విరవరపు రామనాథం, ఎర్ర సారయ్య, రమేష్, గుల్లి కుమార్, సమ్మయ్య, గుల్లి పెద్ద మల్లయ్య, గుల్లి సతీష్, మొలుగురు మొగిలి, రాజేందర్, బర్నబా లతో మందిరంలోని మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

### - హుజురాబాద్‌లో...

లోక రక్షణ కోసం యేసుక్రీస్తు తిరిగి రావడాన్ని పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో హుజురాబాద్ సిఎస్ఐ చర్చిలో ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే రోజున ప్రజల కోసం సిలువ వేయబడిన ఏసుక్రీస్తు తిరిగి ప్రజలను రక్షించడం కోసం సమాధి నుండి వస్తాడని భావించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని క్రైస్తవులు భావిస్తారని పాస్టర్ జాన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సదానందం, కార్యదర్శి సొల్లు బాబు, ప్రియాంక, చరణ్, గూడెం రవీందర్, సొల్లు మహేందర్, రోహన్, శ్రీనివాస్, బాబురావు, ఏలియా, వై. పుష్పలత, రవికుమార్, దుబాసి రాణి, బాబు, రజిత, సంపత్, కనక లక్ష్మి, బాబురావు, స్రవంతి, సొల్లు సునీత, సుమాంజలి, జయంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుకు గౌరవం పెరిగింది

-రుణమాఫీ,500 బోనస్‌తో రైతు కుటుంబాల్లో ఆనందం
-కొనుగోళ్లలో అవినీతి లేకుండా డేగ కళ్ళతో పర్యవేక్షణ
-ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి-ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని,సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు.జూలపల్లి మండలం పెద్దపూర్, తేలుకుంట,చీమల పేట, నాగులపల్లి గ్రామాల్లో ఆదివారం సింగిల్ విండో,ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి ప్రస్తుతం నాలుగో సారి కటింగ్లు లేకుండా కొనుగోలు జరుగు తున్నట్లు చెప్పా రు.వడ్ల సెంటర్లలో ఇలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ పాలనలో కటింగ్‌ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్‌ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసన్నారు.తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని అన్నారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అన్నారు.రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని చెప్పారు.ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు.గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1,234 కోట్ల రూపాయలు అందించగా,అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల రూపాయల బోనస్ ను రైతులు పొందారని తెలిపారు.నియోజకవర్గంలో జూలపల్లి మండల రైతులు ఎక్కువగా ప్రయోజనం పొందారని చెప్పారు.త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు,గోపు విజయ భాస్కర్ రెడ్డి,దుగ్యాల సంతోష్ రావు,బొజ్జ శ్రీనివాస్,గొట్టిముక్కల రవీందర్ రెడ్డి,దారబోయిన నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచాలు,బండి స్వామి,సిరికొండ కొమురయ్య,ఈర్ల స్వామి,కందుకూరు అంజయ్య, తొంటి మధుకర్,పెసరు స్వామి,గొట్టం హన్మంతరెడ్డి,కొంపెల్లి స్వామి,బోట్ల వెంకటేష్,సొల్లు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఆరవెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని రైతులు కోరగా ,త్వరలోనే ఎటువంటి వివాదం లేని ప్రభుత్వ స్థలాన్ని కొనుగోలు కేంద్రం కొరకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, పాలక వర్గ సభ్యులు చెట్ల కిషన్, దేశెట్టి లక్ష్మీ నారాజం, లింగంపల్లి మహేష్, అంజి నాయక్, శ్రీరామ్ అం జయ్య, మండల



కాంగ్రెస్ పార్టీ నాయ కులు తాటిపర్తి శోభారాణి, ఒరుగల శ్రీని వాస్, కదారి తిరుపతి, పూసల తిరుపతి, బందారి శ్రీనివాస్,ఆకుల విష్ణు, ఇస్లావత్ రవి నాయక్ ,మందపల్లి అంజయ్య ,మండ సత్తయ్య పట్నాటి నవీన్, మామిడాల రామాంజనేయులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు శశి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో

## మూడపల్లికి ప్రథమ బహుమతి

చందుర్తి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

వేములవాడ గ్రామీణ మండలం మర్రిపల్లి గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో 40 జట్లు పాల్గొనగా ఈ క్రికెట్ టోర్నమెంటులో చందుర్తి మండలం మూడపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుపొందింది,మూడపల్లి జట్టు నుండి ప్లేయర్స్ హమీద్,మధు, భాస్కర్, సచిన్,పవన్,అభిషేక్,అనిల్,వాసు,బాబు,బాలకిషన్,తేజ,వినయ్ పాల్గొన్నారు.క్రికెట్ పోటీల్లో ప్రతిభా కనబరిచిన జట్టును కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, వట్టిమల్ల రవిలు అభినందించారు.

# జపాన్ లోని కిటాక్యుషు నగరంలో

## ఐటీ మంత్రికి ఘన స్వాగతం

మంథని ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక జపనీస్ సాంప్రదాయ రీతిలో ఆదివారం సాదర స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి తో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు రాష్ట్ర అధికారులకు కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ గారు ఆత్మీయ స్వాగతం పలికారు.ఒకప్పుడు జపాన్ లో అత్యంత కాలుష్య పూరిత నగరంగా పేరుగాంచిన కిటాక్యుషులో గాలి, నీరు, నేల అన్నీ తీవ్ర కాలుష్యంతోకూరుకుపోయిన దుస్థితి ఉండేది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన పరిరక్షణ విధానాలతో కిటాక్యుషు నగరం కోలుకుంది. ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్ ఆవిష్కరణలు, సుస్థిరత పరంగా కిటాక్యుషు నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పర్యావరణ పునరుజ్జీవనానికి, సుస్థిర నగర అభివృద్ధికి ఒక ఆదర్శ నమూనాగా మారింది.కాలుష్యం నుంచి బయటపడేందుకు కిటాక్యుషు నగరంలో అమలు చేసిన విధానాలను, ప్రస్తుతం పాటిస్తున్న జాగ్రత్తలను మేయర్ నేతృత్వంలోని బృందం వివరించింది.

# ఘనంగా ఈస్టర్ పర్వదినం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఈస్టర్ పర్వ దినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఈస్టర్ శాంతి ర్యాలీ నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గోవింద పల్లె ఏసు రక్తం చర్చి జగిత్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గారు రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ . మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమా నంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. మానవాళి పాప విమోచనానికి యేసు క్రీస్తు తన ప్రాణాలను శిలువలో అర్పించిన రోజున గుడ్ ఫ్రైడేగా, తిరిగి మూడో రోజు సమాధి లో నుండి లేచిన రోజును ఈస్టర్ గా జరుపుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో లజారస్,చర్చ్ పాస్టర్స్, క్రైస్తవులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

ప్రభాతవార్త-ఎలిగేడు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలను లక్ష అధికారులను చేయడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు అన్నారు ఆదివారం ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా పావుల వడ్డీ రుణాలు వడ్డీ లేని రుణాలను అందించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ప్రైవేటులో ఉద్యోగాలు చేసుకునే వారికి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనన్నారు గ్రామంలో మహిళా నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి నాగేశ్వరరావు ఏపీఎం సుధాకర్ ఎలిగేడు ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్లు గోపు విజయభాస్కర్ రెడ్డి వేణుగోపాలరావు మాజీ సర్పంచి పరశురాములు గౌడ్లతో పాటు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు

